PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక
# ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 132 | 27 గురువారం, ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

విలేకరులు కావలెను.
నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

## తంబళ్లపల్లె టిడిపి రథసారధి
# శంకరన్నే



– ఏపీ బ్యూరో (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జిగా మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ను నియమిస్తూ టిడిపి అధిష్టానం నిర్ణయం తీసుకుంది. బుధవారం టిడిపి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే జి శంకర్ యాదవ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.శంకర్ యాదవ్ ను తంబళ్లపల్లి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జిగా నియ మించడంతో ఒక్కసారిగా టిడిపి శ్రేణులలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.శంకర్ యాదవ్ ను నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉత్తర్వులు కాఫీ బయటకు రావడంతో ఆయన అనుచరులు సామాజిక మాధ్యమాల్లో ఈ విషయాన్ని హల్ చల్ చేసి అభిమానాన్ని చాటుకున్నారు.తెలుగు తమ్ముళ్లు పెద్దఎత్తున సంబరాలు జరుపుకున్నారు. నియోజకవర్గం లోని ఆరు మండలాలు, మదనపల్లిఓ పట్టణంలోని శంకర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి,స్వీట్స్ పంచుకొని సంబరాలు చేసుకున్నారు.తమ నాయకుడి బలాన్ని పార్టీ అధిష్టానం గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులకు శంకర్ యాదవ్ అనుచరవర్గం ప్రత్యేకంగా



కృతజ్ఞతలు తెలిపారు.నియోజకవర్గంలో బలహీన పడిన తెలుగుదేశం పార్టీని తిరిగి పూర్వవైభవం తీసుకొచ్చేలా కృషి చేస్తారని పార్టీ కార్యకర్తలు భావిస్తున్నారు.త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో అన్ని జడ్పిటిసి, ఎంపీపీ,సర్పంచ్ పదవులను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని శంకర్ యాదవ్,ఆయన కుమారుడు ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

### జి.శంకర్ యాదవ్ రాజకీయ నేపథ్యం

బీసీ వర్గానికి చెందిన శంకర్ యాదవ్ పిటిఎం మండలంలోని మారుమూల గ్రామంలో జన్మించారు.తన విద్యాభ్యాసాన్ని పిటిఎం మండలంలోనే కొనసాగించారు.చదువు పూర్తి కాగానే జీవనోపాధి కోసం బెంగళూరుకు వెళ్లారు.అక్కడ చిన్న చిన్న కాంట్రాక్ట్ పనులు చేసుకుంటూ పెద్ద బిల్డర్ గా ఎదిగారు.ఆర్థికంగా బాగా స్థిరపడ్డాడు.తాను పుట్టిన కరువు నేలను అభివృద్ధి చేయాలని 2008లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు.అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న బలమైన నాయకుడు కలిచర్ల ప్రభాకర్ రెడ్డిని కాదని శంకర్ యాదవ్ కు తంబళ్లపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించారు.

...మిగతా 2 లో...




ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతి నిర్మాణమే
# సీఎం లక్ష్యం...

- అసెంబ్లీ భవన రూపకల్పనపై నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్‌తో కీలక చర్చలు
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాందెండ్ల మనోహర్ం

అమరావతి, ఆగస్టు 26 (ప్రజా సీమ) :

ప్రపంచంలోనే అద్భుతమైన రాజధానిగా అమరావతిని నిర్మించాలన్నదే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర మంత్రి శ్రీ మనోహర్ తెలిపారు. ఈ లక్ష్యానికి అనుగుణంగా రాజధానిలోని శాసనసభ భవనాన్ని అత్యున్నత ప్రమాణాలతో, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్కిటెక్చర్ సంస్థ నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్టనర్స్ ప్రతినిధుల బృందంతో రాష్ట్ర సచివాలయంలో బుధవారం ఉన్నత స్థాయి సమావేశం జరిగిన తదుపరి మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ అమ రావతిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న శాసనసభ భవనానికి సంబంధించి అంత ర్జాతీయ స్థాయి ఆర్కిటెక్చర్ సంస్థ నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్నర్స్ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో పలు అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు.

...మిగతా 2 లో...



## ఆధ్యాత్మిక పిఠాపురానికి
# అభివృద్ధి వెలుగులు

- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో రూ.30.66 కోట్లు కేటాయింపు
- 24 దేవాలయాల పునరుద్ధరణకు రూ.17.06 కోట్లు
- టీటీడీ కల్యాణ మండపానికి రూ.2 కోట్లు
- 48 భజన మందిరాలకు రూ.11.60 కోట్లు
- క్షలాది భక్తులకు మెరుగైన వసతులు కల్పించేలా అభివృద్ధి పనులు'

మంగళగిరి, ఆగస్టు 26 (ప్రజా సీమ) :

ఆధ్యాత్మికత కొలువైన క్షేత్రంలో అభివృద్ధి ఉండాలి.. చరిత్ర ఉన్న చోట పరిరక్షణ ఉండాలి.. సంస్కృతి ఉన్న చోట అది మరింత శోభిల్లాలి" అనేది ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ దృఢ సంకల్పం. పిఠాపురం నియోజకవర్గ చారిత్రక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుతూ, ఆ వైభవాన్ని భవిష్యత్ తరాలకు మరింత ఘనంగా అందించాలనే ఆయన కార్యాచరణ ఇప్పుడు క్షేత్రస్థాయిలో రూపుదాలుస్తోంది. పవన్ కళ్యాణ్ స్వయంగా ప్రత్యేక చొరవ తీసుకొని,న నిరంతర పర్యవేక్షణలో ఈ అభివృద్ధి పనులు ప్రస్తుతం నియోజకవర్గవ్యాప్తంగా శరవేగంగా జరుగుతున్నాయి. నియోజకవర్గంలోని 24 ప్రముఖ దేవాలయాల అభివృద్ధి కోసం రూ.17.06 కోట్ల నిధులను కేటాయించారు. ఈ నిధులతో ఆలయాల నిర్మాణం, పునరుద్ధరణ, మరమ్మతులతో పాటు భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. ...మిగతా 2 లో...

# నేపాల్‌లో జల విలయం...
## ప్రధాని బాలేన్ షాతో మాట్లాడిన మోదీ

- నేపాల్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు
- 105 మంది భారతీయులు సహా 384 మంది పర్యాటకులు గల్లంతు
- సహాయక చర్యలు ముమ్మరం
- నేపాల్ ప్రధానితో ఫోన్ లో మాట్లాడిన మోదీ, సాయానికి సిద్ధమని ప్రకటన



## 'వందేమాతరం' పై కర్ణాటక సీఎం డీకే శివకుమార్ కీలక ప్రకటన


- రెండు చరణాలే పాడతామన్న సీఎం
- కాంగ్రెస్ నిర్ణయానికి కట్టు బడి ఉంటామని ప్రకటన
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆరు చరణాలు ఆలపించిన వైనం
- అది తనకు తెలియకుండా జరిగిందన్న సీఎం డీకే

ప్రతి వర్గాన్ని గౌరవించడమే కాంగ్రెస్ సిద్ధాంతమని వ్యాఖ్యకర్ణాటకలో ప్రభుత్వ కార్యక్రమాల్లో 'వందే మాతరం' పూర్తి గేయాన్ని లు మాత్రమే పాడ తామని తెలిపారు. ఈ విష యంలో పార్టీ వైఖరికి తాను కట్టుబడి ఉన్నానని చెప్పారు.



# ఆంధ్రప్రదేశ్‌ను అన్యమత ప్రదేశ్‌గా మార్చారు

- సాదిక్ లాంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి
- లవ్‌జిహాద్‌కు బలవుతున్న మహిళలు, యువతులు
- వారందరికి బిజెపి అండగా ఉండి పోరాడుతుంది
- టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి హెచ్చరిక



తిరుపతి,ఆగస్ట్26(ప్రజా సీమ) :

ఆంధ్రప్రదేశ్‌ను అన్యమత ప్రదేశ్‌గా మార్చారని, సాదిక్ లాంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాల్సి ఉందని,.. లవ్ జిహాద్‌కు బలవుతున్న మహిళలు, యువ తులకు బిజెపి అండగా ఉండి పోరా డుతు ందని టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో.. ...మిగతా 2 లో...

# బస్సు ప్రమాద ఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి

- అధికారులతో ఆరా తీసిన పవన్ కళ్యాణ్
- క్షతగాత్రకుల మెరుగైన వైద్యం అందించాలన్న లోకేశ్
- భద్రతా ప్రమాణాలపై మంత్రి మండిపల్లి సమీక్ష

అమరావతి,ఆగస్ట్26(ప్రజా సీమ) :

సూర్యాపేట జిల్లాలోని కోదాడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతిచెందిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఆరుగురు మృద్వారా పవన్ తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో మరో 11 మంది తీవ్రంగా గాయ్యన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ ఘటనపై తెలంగాణ రాష్ట్ర అధికారులతో ఏపీ యంత్రాంగం సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ...మిగతా 2 లో...

# నేపాల్‌లో జల విలయం...

## ప్రధాని బాలేన్ షాతో మాట్లాడిన మోదీ

మొదటిపేజీ తరువాయి

పొరుగు దేశం నేపాల్‌ను భారీ వరదలు ముంచెత్తాయి. రసువా ప్రాంతంలోని భోటే కోశీ నదిలో బుధవారం ఆకస్మికంగా సంభవించిన వరదల కారణంగా పెను విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 100 మందికి పైగా భారతీయులతో సహా వందలాది మంది పర్యాటకులు గల్లంతయ్యారు. ఈ విపత్కర పరిస్థితుల్లో నేపాల్‌కు అండగా నిలుస్తామని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. బుధవారం నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. నేపాల్‌కు అవసరమైన అన్ని రకాల మానవతా సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. "ఈ కష్టకాలంలో నేపాల్ సోదర సోదరీమణులకు భారత ప్రజలు తోడుగా ఉంటారు. సహాయక చర్యల కోసం మన బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి" అని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. నేపాల్ టూరిజం బోర్డు (ఎన్టీబీ) విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం, ఈ వరదల్లో మొత్తం 384 మంది పర్యాటకులు గల్లంతయ్యారు. వీరిలో 105 మంది భారతీయులు, 93 మంది నేపాల్ పౌరులు, మిగిలిన వారు విదేశీయులు ఉన్నారు. గల్లంతైన విదేశీయులలో యూకే, ఆస్ట్రేలియా, అమెరికా, మలేషియా, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ దేశాలకు చెందిన వారు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ సంఖ్య ప్రాథమికమైనదేనని, ట్రావెల్ ఏజెన్సీలు, స్థానిక అధికారులతో కలిసి వివరాలను ధ్రువీకరిస్తున్నామని ఎన్టీబీ స్పష్టం చేసింది. గల్లంతైన వారు తొమ్మిది వేర్వేరు ట్రావెల్ ఏజెన్సీల ద్వారా నేపాల్ పర్యటనకు వచ్చారని ప్రాథమిక సమాచారం. కాఠ్మండు టైమ్స్ కథనం ప్రకారం, ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు ఏడుగురు మరణించినట్లు నిర్ధారణ అయింది. గల్లంతైన వారి ఆచూకీ కోసం అధికారులు, సహాయక బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. సమాచారం లేదా సహాయం కోసం పర్యాటకులు, వారి కుటుంబ సభ్యుల కోసం నేపాల్ టూరిజం బోర్డు పలు ఎమర్జెన్సీ నంబర్లను (1234, 1144, 9851289445) జారీ చేసింది. వరద ప్రభావిత ప్రాంతాల్లోని పర్యాటకులు ఆందోళన చెందవద్దని, అధికారిక ప్రకటనలను అనుసరించాలని సూచించింది.

ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతి నిర్మాణమే

# సీఎం లక్ష్యం...

మొదటిపేజీ తరువాయి

శాసనసభ భవనం పైన ప్రత్యేక టవర్‌ను ఏర్పాటు చేసి, అక్కడి నుంచి అమరావతి రాజధాని మొత్తాన్ని వీక్షించేలా నిర్మాణ రూపకల్పన చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్‌లో నియోజకవర్గాల డీలిమిటేషన్ వల్ల ఏర్పడే మార్పులను దృష్టిలో ఉంచుకుని, దీర్ఘకాలిక అవసరాలకు అనుగుణంగా భవన డిజైన్లను రూపొందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 265 శాసనసభ స్థానాలు, 110 శాసనమండలి స్థానాలకు అనుగుణంగా శాసనసభ భవనాన్ని డిజైన్ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ప్రజలు శాసనసభను సందర్శించినప్పుడు రాష్ట్ర ప్రజాస్వామ్య వ్యవస్థ, శాసన ప్రక్రియపై అవగాహన కలిగేలా, వారికి మంచి అనుభూతిని అందించే విధంగా ప్రత్యేకంగా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గవర్నర్ ప్రసంగించే సందర్భాల్లో శాసనసభ, శాసనమండలి ఉభయ సభల సభ్యులందరూ ఒకే చోట కూర్చునేలా సెంట్రల్ హాల్ ఏర్పాటు చేసే విధంగా డిజైన్ రూపొందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. శాసనసభ ప్రాంగణం పూర్తిగా ఆధునిక సౌకర్యాలతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కలిగి ఉండాలని ముఖ్యమంత్రి సూచించారని తెలిపారు. అండర్‌గ్రౌండ్ పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసి, పైభాగంలో పచ్చదనంతో కూడిన గార్డెన్ తరహా ప్రాంగణంగా అభివృద్ధి చేయాలన్నది సీఎం ఆలోచనగా మంత్రి వెల్లడించారు. అలాగే మంత్రులు, విప్‌లు, కమిటీ చైర్మన్లు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు అవసరమైన మెరుగైన సదుపాయాలు కల్పించేలా శాసనసభ భవన రూపకల్పన చేస్తున్నట్లు మంత్రి మనోహర్ తెలిపారు. అత్యాధునిక సాంకేతికత, సమర్థవంతమైన కార్యనిర్వహణ, ప్రజలకు అందుబాటులో ఉండే విధానం, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన మౌలిక సదుపాయాలు, పచ్చదనం ఈ అంశాల సమన్వయంతో అమరావతి శాసనసభ భవనాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

# జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని'

మొదటిపేజీ తరువాయి

క్యాంపు కార్యాలయంలో బుధవారం 'సంజీవని ప్రాజెక్ట్'పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు. కుప్పం నియోజకవర్గం, చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే సంజీవని ప్రాజెక్ట్ అమలుతో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని, వీటిని రాష్ట్రమంతటా అమలు చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబం విద్యకు, వైద్యానికే అత్యధికంగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని... ఈ వ్యయాన్ని తగ్గించేలా చూసేందుకు సంజీవని వంటి కార్యక్రమాలను తీసుకువస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సంజీవని ప్రాజెక్టులో అధికారిక భాగస్వామిగా ఉన్న టాటా ఎండీ సంస్థ వైద్యారోగ్య రంగంలో సరికొత్త ఆవిష్కరణలకు కృషి చేయాలని నిర్దేశించారు. సంజీవని కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు 90 రోజుల ప్రణాళిక సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బేస్‌లైన్ అధ్యయనం, డిజిటల్ మౌలిక వసతుల ఏర్పాటు, శిక్షణ, సర్టిఫికేషన్, జాతీయ, రాష్ట్ర పోర్టల్స్‌తో ఇంటిగ్రేషన్ వంటి చర్యలు 90 రోజుల ప్రణాళికలో ఉన్నాయని వెల్లడించారు. 28 జిల్లాల్లో వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించారు. సమీక్షలో సీఎం మాట్లాడుతూ...'ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్‌గా వైద్యసేవలు అందించాలి. వైద్య సేవలు అందించడంతో పాటు ఆహారపు అలవాట్లు, ఆలోచనా విధానం మారేలా చూడాలి. హోమియోపతి, ఆయుర్వేద, యోగా, ప్రాణాయామం, ఇంకా అత్యాధునిక వైద్య విజ్ఞానాన్ని వినియోగించుకోవాలి. ఏఐ డాక్టర్ కూడా విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావాలి. డేటాను భద్రపరచడం, గోప్యంగా ఉంచడంతో పాటు... డ్యాష్ బోర్డు సిద్ధం చేయాలి. ఆస్పత్రుల్లో శానిటేషన్ సహా వివిధ ఔట్ సోర్సింగ్ సేవల విషయంలో దృష్టి పెట్టాలి. సమర్థవంతంగా వైద్య సేవలు అందించని ఔట్ సోర్సింగ్ సర్వీస్ ప్రొవైడర్లను తొలిగించేలా ఒక విధానం తీసుకురావాలి. విశ్వాసం పెంచేలా వైద్య సేవలు ఉండాలి. ప్రజల మొబైళ్లకు నేరుగా హెల్త్ అప్డేట్స్ పంపించేలా వ్యవస్థను తీర్చిదిద్దాలి.' అని చెప్పారు. కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో సంజీవని కార్యక్రమం అమలుతో వచ్చిన ఫలితాలను సమీక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రాజెక్టు అమలుతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్టు అధికారులు వివరించారు. చిత్తూరులో నమోదైన ఫలితాల ప్రకారం... హైపర్‌టెన్షన్ కేసుల్లో 56 శాతం కేసులు నియంత్రణలోకి వచ్చినట్టు తేలిందన్నారు. డయాబెటిస్ కేసుల్లో 16 శాతం కేసుల తీవ్రత తగ్గిందన్నారు. అలాగే, ప్రైమరీ హెల్త్‌కేర్ సేవల వినియోగంలోనూ గణనీయమైన పెరుగుదల నమోదైనట్టు వెల్లడించారు. సంజీవని సేవలపై పౌరుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు నిర్వహించిన సర్వేలో 91 శాతం మంది సంజీవని సేవల అనంతరం తమ ఆరోగ్యంపై అవగాహన పెరిగిందని చెప్పారు. స్క్రీనింగ్ నుంచి చికిత్స, ఫాలోఅప్ వరకు ఏఐ ఆధారిత ఆరోగ్య వ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. సమీక్షలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి వీరపాండియన్, సంయుక్త కార్యదర్శి రోణంకి గోపాలకృష్ణ, టాటా ఎండీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 'వందేమాతరం' పై కర్ణాటక సీఎం డీకే శివకుమార్ కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మొత్తం ఆరు చరణాలు ఆలపించడంపై ప్రశ్నించగా.. తనకు తెలియకుండానే ఆ నిర్ణయం జరిగి ఉండొచ్చని శివకుమార్ అన్నారు. ఇకపై ప్రభుత్వ కార్యక్రమాల్లో మాత్రం గతంలో నిర్ణయించిన విధంగానే తొలి రెండు చరణాలు మాత్రమే పాడతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇటీవల 1937లో తీసుకున్న నిర్ణయాన్ని మరోసారి సమర్థించింది. బహిరంగ, జాతీయ కార్యక్రమాల్లో వందేమాతరం తొలి రెండు చరణాలు మాత్రమే ఆలపించాలని అప్పట్లో నిర్ణయించినట్లు పేర్కొంది. మొత్తం చరణాలు పాడాలంటూ కొత్త వందేమాతరం బిల్లు రావడం నేపథ్యంలో ఈ అంశంపై కాంగ్రెస్, బీజేపీ మధ్య రాజకీయ వివాదం కొనసాగుతోంది. కాంగ్రెస్ నిర్ణయాన్ని బీజేపీ తప్పుబట్టింది. జాతీయ గేయాన్ని అవమానిస్తున్నారని విమర్శించింది. ఓటు బ్యాంకు రాజకీయాలకు కాంగ్రెస్ పాల్పడుతోందని ఆరోపించింది. ఈ విమర్శలపై శివకుమార్ స్పందించారు. భారత్ భిన్న భాషలు, సంస్కృతులు, ప్రాంతాలతో కూడిన దేశమని అన్నారు. ప్రతి వర్గాన్ని గౌరవించడమే కాంగ్రెస్ సిద్ధాంతమని చెప్పారు. బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. వందేమాతరం తరువాతి చరణాల్లో దుర్గ, లక్ష్మి, సరస్వతి వంటి హిందూ దేవతల ప్రస్తావన ఉందని కాంగ్రెస్ చెబుతోంది. ఇతర వర్గాలకు అవి అభ్యంతరకరంగా ఉండొచ్చన్న కారణంతో తొలి రెండు చరణాలకే పరిమితం కావాలని నిర్ణయించింది. కర్ణాటకలోనూ ఇదే నిర్ణయం అమలవుతుందని శివకుమార్ స్పష్టం చేశారు.

# ఆంధ్రప్రదేశ్‌ను అన్యమత ప్రదేశ్‌గా మార్చారు

మొదటిపేజీ తరువాయి

అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అన్యమత ప్రదేశ్‌గా మార్చారంటూ దుయ్యబట్టారు. హిందూ దేవాలయాలు, దేవతల పై దాడులు చేసి విగ్రహాల చేతులు నరికివేశారని మండిపడ్డారు. సనాతన ధర్మాన్ని ఎవరైనా నాశనం చేయాలని చూస్తే రాబోయే రోజుల్లో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. సనాతన ధర్మాన్ని కాపాడేందుకు బీజేపీ కంకణబద్ధమై ఉందన్నారు. విజయసాయిరెడ్డి ఆరోజు వైసీపీ ప్రభుత్వంలో ఉన్నప్పుడే సనాతన ధర్మంపై మాట్లాడి ఉంటే బాగుండేదని భానుప్రకాశ్ అభిప్రాయపడ్డారు. అన్యాయం జరిగినప్పుడే మాట్లాడాలని.. అప్పుడే ఆ నిజాయితీకి గుర్తింపు ఉంటుందన్నారు. బయటికి వచ్చిన తర్వాత మాట్లాడితే దానికి విలువ తగ్గుతుందని చెప్పుకొచ్చారు. కాకినాడలో సౌజన్య 'లవ్ జిహాద్' ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని తెలిపారు. హిందూ సమాజానికి తామున్నామని భరోసా ఇస్తున్నామని అన్నారు. దేశంలో కొన్ని వేల మంది యువతులు, మహిళలు 'లవ్ జిహాద్'కు బలైపోతున్నారని వ్యాఖ్యానించారు. సాదిక్ లాంటి దుర్మార్గుల వెనుక కర్త, కర్మ, క్రియ ఎవరో గుర్తించి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సాదిక్ కుట్రపై లోతుగా విచారణ జరిపి, శిక్షించాలని ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న చంద్రబాబు నాయుడికి విజ్ఞప్తి చేశారు. సమాజంలో ఉన్న సాదిక్ లాంటి వెధవవలు, దుర్మార్గులు, నీచులను గుర్తించాలని భాను ప్రకాశ్ కోరారు. బాధితులు ఏక్షణంలోనైనా సహాయం కోసం సంప్రదించేలా ప్రభుత్వమే 'టోల్ ఫ్రీ' నంబర్ ఏర్పాటు చేసేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేవరకు వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసుల రక్షణ కూడా బాధితులకు ఏర్పాటు చేస్తామన్నారు. దీనిపై ఏపీ డీజీపీ ప్రత్యేకంగా దృష్టి సారించాలని భాను ప్రకాశ్ రెడ్డి కోరారు.



# తంబళ్లపల్లె టిడిపి రథసారధి శంకరన్నే,,

ఎంతో హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో అతి తక్కువ ఓట్లతో శంకర్ యాదవ్ ఓటమి చెందారు. అయినా నిరుత్సాహం చెందకుండా నియోజకవర్గ ప్రజలు,కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కారం చేసేవారు. ఇదిలా ఉండగా 2014 ఎన్నికలప్పుడు చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు టిడిపిలో చేరారు. తెలుగుదేశం పార్టీ టికెట్ పొందిన శంకర్ యాదవ్ ఆ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఐదేళ్లపాటు నియోజకవర్గాన్ని గణనీయంగా అభివృద్ధి చేశారు. పార్టీని ఎంతో బలోపేతం చేశారు. తిరిగి 2019లో తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యే బరిలోకి దిగారు. అప్పుడు శీని వైసిపి ప్రభంజనంలో శంకర్ యాదవ్ ఓటమి చెందారు. వైసీపీ ప్రభుత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కారం కృషి చేసేవారు. 2024 ఎన్నికల్లో శంకర్ యాదవ్ కు టికెట్ చేజారింది. అయినప్పటికీ పార్టీ బలోపేతానికి అయన ఎంతోకృషి చేశారు. అనంతరం జరిగిన పరిణామాలతో సుమారు ఏడాది కాలం పాటు తంబళ్లపల్లి నియోజకవర్గంలో టిడిపికి ఇన్చార్జి లేకుండా కొనసాగింది. పార్టీకి దిక్కు లేకపోవడంతో తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు నిరుత్సా హానికి గురయ్యారు. మంచి బలమైన నాయకుడుని ఇన్చార్జిగా నియమించాలని పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో మూడు పర్యాయాలు తంబళ్లపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసిన శంకర్ యాదవ్ ను నియమిస్తే పార్టీకి తిరిగి పూర్వ వైభవం వస్తుందని భావించారు. ఎట్టకేలకు అధిష్టానం టిడిపి ఇన్చార్జిగా శంకర్ యాదవ్ ను నియమిస్తూ చర్యలు తీసుకున్నారు. ఈ నిర్ణయంతో టిడిపి బీసీలకు ప్రాధాన్యతనిస్తుందనే అంశానికి,34 శాతం రిజర్వేషన్లకు బలం చేకూరుస్తోంది. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆరు మండలాల్లో జడ్పిటిసి,ఎంపీటీసీ,ఎంపీపీ,సర్పంచ్ పదవులను కూటమి తరపున పోటీ చేసే అభ్యర్థులను గెలిపించుకుంటామని,అందరినీ కలుపుకొనిపోయి తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తామని శంకర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.



# బస్సు ప్రమాద ఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి


మొదటిపేజీ తరువాయి

ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు పవన్ కల్యాణ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతిచెందడంపై మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందని తెలిపారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారికి నివాళులు అర్పిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతిచెందడంపై ఏపీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల భద్రతా ప్రమాణాలు, డ్రైవర్ల అప్రమత్తత విషయంలో రాజీ పడకూడదని తెలిపారు. రోడ్డు భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించేలా అధికారులు మరింత కఠినంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రయాణికుల భద్రతే అత్యంత ప్రాధాన్యంగా అన్ని బస్సుల యాజమాన్యం, డ్రైవర్లు వ్యవహరించాలని ఆయన సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు. ఈ బస్సు ప్రమాదంపై ఏలూరు జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. డీసీఎం కంటైనర్‌ని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీ కొనడంతో ఆరుగురు మృతిచెందిన విషయం తెలిసిందే. హైదరాబాద్ నుంచి ఏలూరు వస్తుండగా ఈ బస్సు ప్రమాదానికి గురైంది. సూర్యాపేట పోలీసులతో ఏలూరు పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నారు. మృతులు, క్షతగాత్రులు వివరాల కోసం అధికారులు ఆరా తీస్తున్నారు.

ఆధ్యాత్మిక పిఠాపురానికి

# అభివృద్ధి వెలుగులు

మొదటిపేజీ తరువాయి



గొల్లప్రోలు సీతారామస్వామి ఆలయంలో ప్రాకార మండపం నిర్మాణం తుది దశకు చేరింది. కొత్తపల్లిలోని జగన్నాథ, సత్యనారాయణ స్వామి ఆలయాల్లో ధ్వజస్తంభాల ప్రతిష్ఠాపన పనులు పూర్తయ్యాయి. పిఠాపురం కొత్తపల్లి వీధిలోని వేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకుల క్వార్టర్ల స్లాబ్ పనులు పూర్తయ్యాయి. శ్రీ కుంతీ మాధవస్వామి ఆలయంలో కాలక్షేప మండపం, రామకృష్ణాపూర్ సూర్యనారాయణ స్వామి ఆలయంలో రాజగోపురం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కుక్కుటేశ్వర స్వామి ఆలయానికి రూ.5 కోట్లు, శ్రీ పాద శ్రీవల్లభ దేవస్థానానికి రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు మొదలు కానున్నాయి. పునరుద్ధరణ జరుగుతున్న ఆలయాల్లో శతాబ్దాల ఘన చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ముఖ్యంగా పిఠాపురంలోని పంచ మాధవ క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందిన 10వ శతాబ్దం నాటి శ్రీ కుంతీమాధవ స్వామి ఆలయంతోపాటు, పిఠాపురం మహారాజుల కాలం నాటి అనేక పురాతన దేవాలయాలు ఈ ప్రాజెక్టు ద్వారా సరికొత్త రూపును సంతరించుకుంటున్నాయి. పిఠాపురం నియోజకవర్గంలోని పుణ్యక్షేత్రాలకు ఏటా సుమారు 13.76 లక్షల నుంచి 18.07 లక్షల మంది భక్తులు వస్తుంటారు. సాధారణ రోజుల్లోనే కాకుండా పండుగలు, ప్రత్యేక పూజలు, కల్యాణోత్సవాల సమయంలో భక్తుల రద్దీ మరింత పెరుగుతుంది. ఆయా పర్వదినాల్లో రోజుకు 20 వేల నుంచి ఏకంగా 50 వేల మంది వరకు భక్తులు తరలివస్తుంటారు. ఈ భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయాల ఆధునీకరణ పనులు చేపడుతున్నారు. పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో గతంలో పాడా ఆధ్వర్యంలో పిఠాపురం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపాన్ని అన్ని ఆధునిక వసతులతో పునర్నిర్మించారు. అలాగే, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ మాడ వీధుల విస్తరణ పనులను విజయవంతంగా పూర్తి చేశారు. ఇదే స్ఫూర్తితో ప్రస్తుతం యు.కొత్తపల్లి మండలంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపం నిర్మాణానికి రూ.2 కోట్లను ప్రత్యేకంగా కేటాయించారు. వివాహాలు, ధార్మిక కార్యక్రమాలు, ఇతర సామాజిక అవసరాలకు అనువుగా అత్యాధునిక వసతులతో ఈ కల్యాణ మండపాన్ని నిర్మించనున్నారు. కాకినాడ జిల్లావ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించే లక్ష్యంతో 419 భజన మందిరాలను పునర్నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో తొలి దశలో 48 భజన మందిరాల నిర్మాణానికి రూ.11.60 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ భజన మందిరాలు కేవలం భక్తి కార్యక్రమాలకే పరిమితం కాకుండా.. భజనలు, ఆధ్యాత్మిక సమావేశాలు, స్థానిక సాంస్కృతిక వేడుకలు, గ్రామస్థాయి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయనున్నారు. మొత్తంగా రూ.30.66 కోట్లతో చేపడుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలు పిఠాపురం ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణతోపాటు ఆలయాల ఆధునికీకరణ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు, గ్రామీణ సామాజిక వేదికల బలోపేతానికి దోహదపడనున్నాయి.

# సంపాదకీయం

## ఆర్థికపతనం దిశగా .. అమెరికా ఫస్ట్ నినాదం !

ఇరాన్‌తో జరిగిన యుద్ధం, అంతర్జాతీయంగా వివిధ దేశాలతో అనుసరిస్తున్న విధానా వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోంది. ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల సామాన్య పౌరులను చికాకు పెట్టిస్తోంది. ఇప్పటికే అక్కడ గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. నిత్యాసవర ధరలు కూడా పెరిగాయి. ఇరాన్‌తో యుద్ధం వల్ల అమెరికా ఓ రకంగా చతికిలపడిందనే చెప్పాలి. ఈ అనుభవం రష్యాకు కూడా వచ్చింది. ఉక్రెయిన్‌పై దాడులు రష్యానూ దెబ్బతీసాయి. యుద్ధాలతో విజయం దక్కకపోగా... ఆర్థిక రంగంలో వైఫల్యాలలు తీవ్రమవుతున్నాయి. దేశంలో సగటు పౌరులు ట్రంప్‌ను ఎన్నుకున్నందుకు బాధ పడుతున్నారు. ప్రపంచంతో సక్రమమైన సంబంధాలు కోల్పోవడంతో వారు అనేక రంగాల్లో ఇబ్బందులు పడుతున్నారు. వలసలపై ఆంక్షలు, ప్రపంచ దేశాలపై విచక్షణారహిత సుంకాల సమరం అమెరికాను అన్ని విధాల దెబ్బతీస్తున్నాయి. భౌగోళిక రాజకీయాలలోను, అంతర్జాతీయ ఆర్థిక రంగంలోనూ అభ్యుదయానికి కాకుండా అరాచకానికి ట్రంప్ కారకుడు అవుతున్నారు. భారత్ సహా వర్ధమాన దేశాలన్నీ ఆర్థిక సంక్షోభం అంచుకు చేరుతున్నాయి. ఇవన్నీ ప్రత్యక్షంగా పరోక్షంగా అమెరికాను కూడా ముంచుతున్నాయి. అయినా ట్రంప్ ఇవేవీ గమనించడం లేదు. వచ్చే నవంబర్‌లో మధ్యంతర ఎన్నికలకు వెళ్లుతున్న అమెరికా ట్రంప్‌కు మద్దతుగా నిలుస్తుందా అనుమానాలు బయలుదేరాయి. లేక కొత్త ప్రస్థానాన్ని ప్రారంభిస్తుందా అని ప్రపంచమంతా ఎదురుచూస్తున్న విషయమిది. అమెరికాకు ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందన్నది వేరుగా చర్చించుకోవాల్సిన అవసరం లేదు. నిరంతర యుద్ధ వ్యయాలు, సంపన్న వర్గాలకు పెద్ద ఎత్తున పన్ను కోతలు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఉక్రెయిన్, ఇరాన్ యుద్ధాల మూలంగా తీవ్రమవుతున్న ఇంధన, సరఫరాల సంక్షోభాలు కూడా తోడయ్యాయి. అంతర్జాతీయ కరెన్సీగా డాలర్ ప్రాబల్యం తగ్గడం మొదలైంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న అంతర్జాతీయ వాణిజ్య విధానాలు పరిస్థితిని మరింతగా దిగజార్చి వేస్తున్నాయి. ఫలితంగా అమెరికా జాతీయ రుణం ఆ దేశ స్థూల దేశియోత్పత్తిలో 126 శాతంగా ఉన్నది. పోటీదారు అయిన చైనా జాతీయ రుణం జీడీపీలో 83 శాతంగా మాత్రమే ఉండగా జపాన్ జాతీయ రుణం జీడీపీలో ఇంచుమించు 250 శాతంగా ఉన్నది. అయితే జపాన్ ప్రభుత్వం తీసుకున్న రుణాలలో అత్యధికం దేశీయ బ్యాంకులు, మదుపుదారుల నుంచి తీసుకున్నవే. అమెరికా తనకు అవసరమైన నిధులను చాలా వరకు ఫెడరల్ రిజర్వ్ బాండ్లను విక్రయించడం ద్వారా సమకూర్చుకుంటున్నది. ఈ బాండ్ల కొనుగోలుదారు లలో అత్యధికులు విదేశీ సంస్థలు, మదుపుదారులే కావడం గమనార్హం. ఈ భారీ రుణంపై ఏటా 1 లక్ష కోట్ల డాలర్లకు పైగా వడ్డీ చెల్లిస్తున్నారు. అమెరికా ప్రభుత్వ బాండ్లను కొనుగోలు చేసినవారు నష్టాలు వాటిల్ల వచ్చనే భయంతో వాటిని విక్రయిస్తున్నారు. తక్కువ వడ్డీ రేట్లకు ఆ బాండ్లను మరిన్ని కొనడానికి నిరాకరి స్తున్నారు. ఈ పరిస్థితి కూడా అమెరికా రుణ సంక్షోభానికి దారితీసింది. దీని నుంచి బయట పడేందుకు తాను అమ్మిన బాండ్లను తానే కొనుగోలు చేసేందుకు అమెరికా సంసిద్ధమయినప్పటికీ పరిస్థితి మెరుగు పడడం లేదు. ఫెడరల్ ప్రభుత్వం తీసుకునే రుణం గరిష్ఠంగా 41.1 ట్రిలియన్ డాలర్లకు మించకూడదని గత ఏడాది అమెరికా కాంగ్రెస్ పరిమితి విధించింది. అయితే అంతకంతకూ పెరుగుతోన్న జాతీయ రుణ పరిమాణం ఆ గరిష్ఠ పరిమితిని 2027 ద్వితీయార్థంలో దాటుతుందని ఆర్థికవేత్తలు విశ్లేషిస్తున్నారు. ఇదంతా కూడా వాణిజ్య విధానాల కారణంగానే అని చెప్పుకోవాలి. వివిధ దేశాలపై వాణిజ్య యుద్ధం ప్రకటించడంతో స్వేచ్ఛా వాణిజ్యం దెబ్బతింది. ప్రతిసెకనూ 90వేల డాలర్ల మేరకు, దినసరిన 7.8 బిలియన్ డాలర్ల మేరకు జాతీయ రుణం పెరుగుతుందని కాంగ్రెస్ జాయింట్ ఎకనామిక్ కమిటీ వెల్లడించింది. 2036 సంవత్సరం నాటికి ఈ రుణభారం 64 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని కూడా ఆ కమిటీ పేర్కొంది ప్రతి అమెరిన్ పౌరుడిపై తలసరి రుణభారం 1,19,686 డాలర్లుగా లెక్క కట్టింది. అమెరికాకు ఈ రుణ దుస్థితి దాపురించడానికి డెమొక్రాటిక్, రిపబ్లికన్ ప్రభుత్వాలు రెండూ కారణమయినప్పటికీ డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు మరింత దిగజార్చా యని అమెరికన్‌లే గగ్గోలు పెడుతున్నారు. అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా చేస్తానన్న ట్రంప్ నిజానికి అమెరికా పతనాన్ని మరింత వేగవంతం చేస్తున్నారని అనేకులు వాపోతున్నారు. అమెరికా ఫస్ట్ నినాదం ఇప్పుడు ఆర్థిక పనం దిశగా సాగుతోంది.

# ఆధ్యాత్మిక పిఠాపురానికి అభివృద్ధి వెలుగులు.... రూ. 30.66 కోట్ల నిధులు.






పిఠాపురం: (ప్రజా సీమ )

పిఠాపురం నియోజకవర్గంలోని చారిత్రక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ ఆలయాలు, భజన మందిరాలు, కల్యాణ మండపాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలో మొత్తం రూ.30.66 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో 24 దేవాలయాల అభివృద్ధికి రూ.17.06 కోట్లు, 48 భజన మందిరాల నిర్మాణానికి రూ.11.60 కోట్లు, యు.కొత్తపల్లి మండలంలోని టీటీడీ కల్యాణ మండపం నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించారు.

24 ఆలయాల అభివృద్ధికి రూ.17.06 కోట్లునియోజకవర్గంలోని 24 ప్రముఖ దేవాలయాల నిర్మాణం, పునరుద్ధరణ, మరమ్మతులతో పాటు భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు రూ.17.06 కోట్ల నిధులు కేటాయించారు. గొల్లప్రోలు సీతారామస్వామి ఆలయంలో ప్రాకార మండపం నిర్మాణం తుది దశకు చేరుకుంది. కొత్తపల్లిలోని జగన్నాథ, సత్యనారాయణ స్వామి ఆలయాల్లో ధ్వజస్తంభాల ప్రతిష్ఠాపన పనులు పూర్తయ్యాయి.పిఠాపురం కొత్తపల్లి వీధిలోని వేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకుల క్వార్టర్ల స్లాబ్ పనులు పూర్తయ్యాయి. శ్రీ కుంతీమాధవస్వామి ఆలయంలో కాలక్షేప మండపం, రామకృష్ణాపూర్ సూర్యనారాయణ స్వామి ఆలయంలో రాజగోపురం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కుక్కుటేశ్వర స్వామి ఆలయానికి రూ.5 కోట్లు, శ్రీపాద శ్రీవల్లభ దేవస్థానానికి రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.శతాబ్దాల చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రాలకు ఆధునిక సౌకర్యాలు కల్పించడంతో పాటు వాటి ప్రాచీన వైభవాన్ని కాపాడేలా పనులు చేపడుతున్నారు. పిఠాపురంలోని పంచ మాధవ క్షేత్రాల్లో ఒకటైన 10వ శతాబ్దం నాటి శ్రీ కుంతీమాధవ స్వామి ఆలయంతో పాటు పిఠాపురం మహారాజుల కాలం నాటి పలు పురాతన దేవాలయాలు ఈ అభివృద్ధి కార్యక్రమాలతో కొత్త రూపును సంతరించుకోనున్నాయి.భక్తులకు మెరుగైన వసతులుపిఠాపురం నియోజకవర్గంలోని పుణ్యక్షేత్రాలకు ఏటా సుమారు 13.76 లక్షల నుంచి 18.07 లక్షల మంది భక్తులు వస్తుంటారు. పండుగలు, ప్రత్యేక పూజలు, కల్యాణోత్సవాల సమయంలో భక్తుల రద్దీ మరింత పెరుగుతూ రోజుకు 20 వేల నుంచి 50 వేల మంది వరకు భక్తులు తరలివస్తుంటారు. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయాల ఆధునీకరణ, మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపడుతున్నారు. టీటీడీ కల్యాణ మండపానికి రూ.2 కోట్లుయు.కొత్తపల్లి మండలంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కల్యాణ మండపం నిర్మాణానికి రూ.2 కోట్లను కేటాయించారు. వివాహాలు, ధార్మిక కార్యక్రమాలు, ఇతర సామాజిక అవసరాలకు అనువుగా అత్యాధునిక వసతులతో దీనిని నిర్మించనున్నారు. గతంలో పిఠాపురం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపాన్ని ఆధునిక వసతులతో పునర్నిర్మించడంతో పాటు ఆలయ మాడ వీధుల విస్తరణ పనులు కూడా చేపట్టారు.పల్లెల్లో ఆధ్యాత్మిక శోభకు భజన మందిరాలుగ్రామీణ ప్రాంతాల్లో ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించే లక్ష్యంతో కాకినాడ జిల్లావ్యాప్తంగా 419 భజన మందిరాల పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో తొలి దశలో 48 భజన మందిరాల నిర్మాణానికి రూ.11.60 కోట్ల నిధులు మంజూరయ్యాయి. భజనలు, ఆధ్యాత్మిక సమావేశాలు, స్థానిక సాంస్కృతిక వేడుకలు, గ్రామస్థాయి ధార్మిక కార్యక్రమాలకు ఈ మందిరాలను వినియోగించేలా అభివృద్ధి చేయనున్నారు.మొత్తంగా రూ.30.66 కోట్లతో చేపడుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలు పిఠాపురం ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణతో పాటు ఆలయాల ఆధునీకరణ, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక--సాంస్కృతిక వేదికల బలోపేతానికి దోహదపడనున్నాయి. ఆధ్యాత్మికతకు నిలయమైన పిఠాపురం క్షేత్రాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా ఈ పనులు కొనసాగుతున్నాయి.

# బైరాన్‌పల్లి నెత్తుటి గాథకు నేటితో 78ఏళ్లు

(ప్రజా సీమ )

సరిగ్గా 78 ఏళ్ల క్రితం...బైరాన్‌పల్లిలో నరమేధం... మట్టిమనుషుల తిరుగుబాటు.. దోపిడీపై దండయాత్ర.. నిజాం మూకలపై నిప్పుల యాత్ర.. అగ్ని జ్వాలలై రగిలిన నెత్తుటి మడుగు.. గడ్డి కోసిన చేతులే కొడవళ్లు పట్టాయి. బువ్వొండిన చేతులే తుపాకీలు పట్టాయి. దొరల దాష్టీకాలకు... రజాకార్ల రాక్షసత్వానికి వ్యతిరేకంగా పిడికిలెత్తాయి. గడీల పాలనను ప్రజలే తరిమికొట్టారు. సామాన్యులే సాయుధులై రణనినాదం చేశారు. రైతన్నలే నిప్పుకణికలై విప్లవ శంఖం పూరించారు. వీర యోధుల త్యాగాలకు నెత్తుటి సాక్ష్యమే బైరాన్ పల్లి. నాటి తరానికే కాదు... నేటి తరానికీ స్ఫూర్తినిస్తోంది.1948 ఆగస్టు 27న బైరాన్‌పల్లిలో నరమేధం జరిగింది. సాయుధ పోరులో 118 మంది వీరమరణం పొందారు. భారత చరిత్రలోనే మాయని మచ్చగా నిలిచినా... భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయ కమైం దిఅది 1948 ఆగస్టు 27ఆ రోజు బైరాన్‌పల్లిలో ఉన్మాదం తాండవించింది. గ్రామ స్వరాజ్యం కోసం 92 మంది ఒకే రోజు నిజాం సేనల చేతుల్లో బలయ్యారు.బైరాన్‌పల్లి పోరాటం కేవలం నిజాం వ్యతిరేక పోరాటమే కాదు.. చరిత్రలోకి తొంగిచూస్తే అది బ్రిటిష్ వ్యతిరేక పోరాటం.. సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమం.. నిజాం సేనలను తొలుత ఊరి పొలిమేరల్లోకి తరిమికొట్టిన సాహసం వారిది. గ్రామాలపై దాడులు చేసి ఊళ్లకు ఊళ్లే తగలబెట్టి వల్లకాడుగా మార్చారు రజాకార్లు. నిజాం రజాకార్ల అకృత్యాలకు ఎంతోమంది తమ మాన ప్రాణాలను కోల్పోయారు. వీరుల్ని నిరాయుధుల్ని చేసి ప్రాణాలు తీసిన పిరికిపందల చరిత్ర ఒక వైపు ఉంటే.. మరోవైపు త్యాగాల చరిత్ర.. వ్యక్తి స్వార్థం లేని ఒక సమూహ లక్ష్యం కలిగినటిది.ఓ వైపు యావత్ భారతదేశం స్వాతంత్ర్య సంబురాల్లో మునిగితేలుతూ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుతుండగా మరో వైపు నిజాం రాజుల ఏలుబడిలో ఉన్న పల్లెలన్నీ రజాకారు మూకల ఆగడాలు, దుశ్చర్యలతో వణికిపోతున్నాయి. రజాకార్లను ఎదురించి పోరాడలేక పల్లె ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కాలం వెల్లదీస్తున్నారు. రజాకార్ల దురాగతాలను భరించలేక వారిపై తొలిసారిగా తిరుగుబాటు ప్రకటించి జంగ్‌సైరన్ చేసిన గ్రామమే.. వీరబైరాన్‌పల్లి. ఈ గ్రామానికి ఉన్న చారిత్రక నేపథ్యం మరే గ్రామానికి లేదనడంలో సందేహం లేదు. బైరాన్‌పల్లి.. ఈ ఊరు పేరు వింటేనే రజాకార్లు హడలిపోతారు. గ్రామంలో అడుగుపెట్టేందుకు నిజాం ెఏర్పాటుబైరాన్‌పల్లిలో ఇమ్మడి రాజిరెడ్డి, దుబ్బూరి రామిరెడ్డి, మోటం రామయ్యలాంటి యువకులు గ్రామరక్షణ దళాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వానికి పన్నులు కట్టడం మానేశారు. దొరలపై ధిక్కార స్వరం వినిపించి గ్రామమంతా ఒకేతాటిపై నిలిచేలా చేశారు. తమ పొరుగు గ్రామమైన లింగాపూర్‌పై దాడిచేసి ధాన్యాన్ని ఎత్తుకెళుతున్న క్రమంలో... బైరాన్‌పల్లి గ్రామరక్షక దళం నాయకులు, గ్రామస్తులంతా ఏకమై గొడ్డళ్లు, బరిసెలు, ఒడిసెలతో ఎదురుదాడికి దిగారు. దీంతో కక్షగట్టిన రజాకార్లు బైరాన్‌పల్లిని విధ్వంసం చేయాలనే నిర్ణయానికొచ్చారు.1948 మే నెలలో బైరాన్‌పల్లిపై దాడికి విఫలయత్నం1948 మే నెలలో 60 మంది రజాకార్లు తుపాకులతో బైరాన్‌పల్లిపై దాడికి ప్రయత్నించి విఫలమయ్యారు. రెండోసారి 150 మంది రజాకార్లు పోరుగ్రామంపై దాడికి పాల్పడి ఓటమి చెందారు. ఇలా రెండుసార్లు ఘోరంగా విఫలమైన రజాకార్లు బైరాన్‌పల్లిపై ప్రతీకారం పెంచుకున్నారు. 1948 ఆగస్టు 27న రాక్షసులు పంజా విసిరారు. జనమంతా గ్రామ బురుజుపైకి వెళ్లి తలదాచుకున్నారు. వారికి రక్షణగా గ్రామరక్షక దళాలు నిలిచా యి. బురుజుపై నుంచి రజాకార్లపైకి కాల్పులు జరిపాయి. 1948 ఆగస్టు 27న వేకువజామున గ్రామంలో తుపాకీ మోతలు వినిపించాయి. ఊరంతా ఒక్కసారిగా ఉలిక్కి పడింది. నిజాం సైన్యాధ్యక్షుడు ఖాసీం నాయకత్వంలోని రజాకారు సైన్యం గ్రామంలో తమకు జరిగిన పరాభావానికి ప్రతీకారం తీర్చుకునేందుకు 12వందల మంది బలగంతో భారీ మందు గుండు సామగ్రి, తుపాకులతో దొంగచాటున గ్రామపొలిమేర్లకు చేరుకున్నారు. గ్రామపొలిమేర్లలో కాపలాగా ఉండి రజాకార్ల కదలికలను గ్రామ రక్షక దళాలకు అందించే విశ్వనాథ్‌భట్‌జోషిని రజాకార్లు పట్టుకొని బంధించారు. తెల్లవారుజామున బహిర్భూమికి వచ్చిన ఉల్లెంగల వెంకటనర్లయ్యను రజాకార్లు పట్టుకోగా వారి నుండి తప్పించుకొని గ్రామాన్ని చేరుకొని రజాకార్లు గ్రామంలో చొరబడ్డారు అని కేకలు వేశాడు.గ్రామానికి రక్షణ కేంద్రంగా ఉన్న బురుజుపైనున్న దళ కమాండర్ రాజిరెడ్డి ప్రజలంతా రక్షణలోకి వెళ్లేందుకు నగారా మోగించాడు. బురుజుపై కాపలాగా ఉన్న మోటం రామయ్య, మోటం పోచయ్య, బలిజ భూమయ్య నిద్ర మత్తు వదిలించుకునేడ్డ నిప్పు రవ్వలతో బురుజుపై నిల్వ చేసిన మందుగుండు సామగ్రి పూర్తిగా కాలిపోయింది. దీంతో గ్రామంలోకి ప్రవేశించిన రజాకార్లు దొరికినోళ్లను దొరికినట్లుగా మటుకులు బలికాగా 25మంది రజాకార్లు చనిపోయినట్లు రికార్డులలో ఉంది.బైరాన్‌పల్లితో పాటు కూటిగల్ గ్రామంలో రజాకార్లు దాడులు చేసి 30మందిని పొట్టన పెట్టుకున్నారు. బైరాన్‌పల్లి పోరాట స్ఫూర్తితో హైదరాబాద్ సంస్థానంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఉధృతంగా సాగింది. భారత సర్కార్ నిజాం ప్రభుత్వంపై సైనిక చర్యకు దిగేందుకు సిద్ధం కాగా నిజాం ప్రభువు దిగివచ్చి అఖండ భారతదేశంలో హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేయడం జరిగింది.రజాకార్లకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసిన అమరులను, సమరయోధులను నాటి సీమాంధ్ర పాలకులు నిర్లక్ష్యం చేశారు. జలియన్‌వాలా బాగ్ దురాగాతాన్ని మించిన బైరాన్‌పల్లి పోరాటాన్ని భవిష్యత్ తరాలకు అందేవిధంగా పోరాట ఘట్టాన్ని పాఠ్యంశాల్లో చేర్చి ,గ్రామంలో స్మృతి వనాన్ని ఏర్పాటు చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ప్రతిపాదనలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. నాటి పోరాటంలో గ్రామంలోని ప్రతి కుటుంబం ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొంది. నాటి సమరయోధులకు ఎలాంటి పింఛన్ అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన తొలి, మలిదశ ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచిన బైరాన్‌పల్లి పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**రజా**
**కార్లపై తిరుగుబాటు అదో**
**వీరపోరాటం - సాయుధ పోరులో 118**
**మంది వీరమరణం - చరిత్ర పుటల్లో స్థానం**
**దొరకని రక్తాక్షరం**

ప్రజాసీమ

# కూటమి పాలనలో అభివృద్ధి గోరంత - ప్రచారం కొండంత

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విమర్శలు**

**- మదనపల్లి పర్యటనలో స్వాగతం పలికిన ఎస్.రెడ్డి సాహెబ్**

మదనపల్లె (ప్రజా సీమ) :

కూటమి పాలనలో అభివృద్ధి తక్కువ - ఆర్భాటం ఎక్కువని సూపర్ సిక్స్ హామీలలో మిగిలిపోయిన వాటి మాటేమిటని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు .బుధవారం మదనపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చేటందుకు సూపర్ సిక్స్ హామీలు ప్రధాన కారణమన్నారు.రెండు సంవత్సరాలు పూర్తయినా ఇంకా సూపర్ సిక్స్ హామీలలో ప్రధానమైన హామీలు అమలు కాలేదన్నారు. తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి కింద ప్రతి నిరుద్యోగి నెలకు రూ.3 వేలు ఆర్థిక సహాయం చేస్తామని సూపర్ సిక్స్ హామీలలో కూటమి పార్టీలు చెప్పడం జరిగిందని,ఇంతవరకు ఆ హామీ అమలులోకి రాలేదన్నారు.ఆ విధంగా చంద్రబాబు ప్రభుత్వం నిరుద్యోగ యువతను నమ్మించి మోసం చేసిందని తులసి రెడ్డి ధ్వజమెత్తారు.ఆడబిడ్డ నిధి కింద 19 - 59 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500 ఆర్థిక సాయం చేస్తామని సూపర్ సిక్స్ హామీలలో చెప్పడం జరిగిందని,ఇప్పటివరకు అమలు కాలేదని,ఆడబిడ్డలను నమ్మించి మోసం చేయడం భావ్యం కాదని తులసి రెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే సామాజిక పెన్షన్ ఇస్తామని కూటమి పార్టీలు చెప్పడం జరిగిందని,రెండేళ్లయినా ఇప్పటివరకు అమల ుకు నోచుకోలేదన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,ముస్లిం మైనారిటీలను నమ్మించి మోసగించడం ఏమాత్రం సమంజసం కాదని తులసి రెడ్డి అన్నారు.ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వచ్చే సెప్టెంబర్ 1వ తేదీ నుంచి పైమూడు హామీలను అమలు చేయాలని తులసి రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మీడియా సమావేశంలో మదనపల్లి నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ మాజీ కన్వీనర్ రెడ్డి సాహెబ్,కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగం రామకృష్ణారెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శరత్ కుమార్ రెడ్డి,మదనపల్లి మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ అలీ,యువజన కాంగ్రెస్ నాయకుడు హరినాథ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమరనాథ్ రెడ్డి,ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,ఐచర్ రమణ,చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# నేడు వికసిత్ భారత్ యువ కనెక్ట్ - స్పోర్ట్స్ ఎడిషన్ ప్రోగ్రాం

**- మిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ వెల్లడి**

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగష్ట్ 27 అనగా గురువారం వికసిత్ భారత్ యువ కనెక్ట్ - స్పోర్ట్స్ ఎడిషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులు,క్రీడాకారులతో వర్చువల్‌గా సంభాషించనున్నట్లు తెలిపారు.ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఆగష్ట్ 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తారని,ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా యువత భాగస్వామ్యం,క్రీడల అభివృద్ధి,దేశ నిర్మాణం లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భారత క్రీడా రంగంలో గత 12 సంవత్సరాల్లో సాధించిన పురోగతి,క్రీడా మౌలిక వసతుల విస్తరణ,యువ క్రీడాకారులకు అందుతున్న అవకాశాలు,క్రీడా పర్యావరణ వ్యవస్థలో వచ్చిన మార్పులపై ప్రధానమంత్రి ప్రసంగించనున్నట్లు తెలిపారు.అన్నమయ్య జిల్లాకు సంబంధించిన ఈ కార్యక్రమం మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీలో జరగనుందని క్రీడాకారులు,విద్యార్థులు ఉదయం 10 గంటలలోపు యూనివర్సిటీకి చేరుకోవాలని తెలిపారు.ప్రధానమంత్రి ప్రసంగం అనంతరం యువత,మైభారత్ వాలంటీర్లు,స్థానిక క్రీడాకారులతో పరస్పర చర్చలు,అవగాహన కార్యక్రమాలు నిర్వహించి క్రీడారంగ అభివృద్ధి,యువతకు అందుతున్న అవకాశాలపై చర్చించనున్నట్లు తెలిపారు.యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంతోపాటు క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు,జాతీయ భావన పెంపొందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.రామనాథన్,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్,ఎన్.సి.సి ఆఫీసర్ పి.రాజేష్ పాల్గొన్నారు.



# రాజ్యాధికారం కోసం ఐకమత్యంతో ముందుకు సాగుదాం





**- తొగటవీర క్షత్రియ ప్రముఖుల స్పష్టం**

**- బిజెపిలో పదవులు అలంకరించిన వీరాంజనేయ ప్రసాద్,భువనేశ్వరి సత్యలకు ఘనసన్మానం**

మదనపల్లె (ప్రజా సీమ) :

రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగుదామని తొగటవీర క్షత్రియ ప్రముఖులు స్పష్టం చేశారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోడెం వీరాంజనేయ ప్రసాద్,అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా భువనేశ్వరి సత్యలు నియమితులయ్యారు.ఈ నేపథ్యంలో వారికి జన్మభూమి కాలనీలోని గంగోత్రి కళ్యాణ మండపం నందు తొగటవీర క్షత్రియులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత కొంతకాలంగా తొగటవీర క్షత్రియులు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నారని, ముఖ్యంగా రాజకీయ రంగంలో రాణిస్తుండడం శుభసూచకమన్నారు.ఓట్ల పరంగా,జనాభా పరంగా ఎక్కువగా నివసిస్తున్నప్పటికీ ఇంతకాలం తగిన రాజకీయ ప్రాధాన్యత లభించలేదని ,ఇందుకు అవగాహన రాహిత్యం,ఐకమత్య లోపమే కారణమని వివరించారు. ఇకమీదట ఐకమత్యంతో ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైందని వెల్లడించారు.అనంతరం మోడెం వీరాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం తొగట క్షత్రియులు వివిధ పార్టీలలో పలు హోదాలలో కొనసాగుతు ఒడడం హర్షణీయమన్నారు .కూటమి ప్రభుత్వం ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉందన్నారు.అయితే ఎవరు ఏ పార్టీలో ఉన్నప్పటికీ త్వరలో జరుగబోవు స్థానిక సంస్థలు ఎన్నికలు,2029లో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం తొగటవీర క్షత్రియులకు అధిక మొత్తంలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా తొగటవీర క్షత్రియులు కీలక పాత్ర పోషిస్తున్నారని స్పష్టం చేశారు.తనకు రాష్ట్రస్థాయి పదవి కేటాయించిన బిజెపి అధిష్టానానికి,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్,సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతు న్నానన్నారు.అదేవిధంగా భువనేశ్వరి సత్య మాట్లాడుతూ బిజెపి అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనను నియమించి నందుకు పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఈ పదవి తన బాధ్యతను మరింత పెంచిందని పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని,తొగటవీర క్షత్రియుల సంక్షేమానికి రాజీలేని పోరాటం చేస్తానని తెలిపారు.ఈ అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్,జిల్లా అధ్యక్షులు పులి నరేంద్ర కుమార్ రెడ్డి,ఇతర ప్రముఖులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు .ఇందులో భాగంగా మోడెం వీరాంజనేయ ప్రసాద్,భువనేశ్వరి సత్యలను గజమాలలు ,పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తొగటవీర క్షత్రియ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు భోజనపు వెంకట నారాయణ, శ్రీరామ్ చినబాబు, వెంకటరత్నం, గంగోత్రి గంగాధర్ మదనపల్లి అర్బన్ ప్రధాన కార్యదర్శి బొమ్మిశెట్టి గోకుల్, నాయకులు పురాణం చంద్రశేఖర్, మోడెం సిద్ధప్ప,ఆర్. నీలకంఠ ,ఉప్పు రామచంద్ర, బండి నాగరాజు,ఎస్.వి రమణ,మందపల్లి రమణ, ఆర్.ఆంజనేయులు , ఆర్.రత్నమయ్య,శివయ్య ,మోడెం నాగరాజు,కుర్ర వెంకటరమణ ,చిట్టెం రామచంద్ర, మల్లికార్జున ,ఆనంద, రామిశెట్టి కృష్ణ (కమలామర్రి),బిజెపి వెంకటేష్, సుబ్బయ్య,పురం సహదేవ,గుండ్లపల్లి ప్రభాకర తదితరులు పాల్గొన్నారు.

# స్టాంప్ రైటర్ జనరల్ సెక్రెటరీ సురేంద్రబాబు జన్మదిన వేడుకలు

రాజంపేట,(ప్రజా సీమ)

రాజంపేట పట్టణ దస్తావేజు లేఖర్ల సంఘం జనరల్ సెక్రెటరీ కోటపాటి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను స్టాంపు రైటర్ల సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్ర బాబు చే కేకును కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టాంప్ రైటర్ జనరల్ సెక్రెటరీ కోటేశ్వర, నరసింహ రాజు, రామారావు, మధు, చంద్రబాబు, రామసుబ్బయ్య, చంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మధర్ థెరిస్సా జయంతి

**- చిత్రపటానికి ఘన నివాళులు**

వేంపల్లె ప్రజాసీమ:

నోబెల్ ప్రైజ్ గ్రహిత, భారతరత్న మధర్ థెరిస్సా జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం మధర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవగా భావించిన మహోన్నత మానవత మూర్తి మధర్ థెరిస్సా అని తెలిపారు. ప్రార్థించే పెదాల కంటే సేవ చేసే చేతులు మిన్న అని మధర్ థెరిస్సా నిరుపించారని వెల్లడించారు. ఆమె జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శణీయం, అనుసరణీయం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి అలివేలమ్మ, నాయకులు సుబ్రమణ్యం, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.



# పుణ్యక్షేత్రాల సందర్శనలో నిమగ్నమైన విశ్రాంత ఉద్యోగులు





**- మదనపల్లె యూనిట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ హర్షం**

మదనపల్లె (ప్రజా సీమ) :

ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి ఎన్నికలు ఏలూరులో ప్రశాంతంగా జరిగాయి.ఎన్నికలు ముగిసిన అనంతరం తిరుపతి జిల్లా రాష్ట్ర సెక్రెటరీ గోపాల్,శంకరయ్యల ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా నుండి మదనపల్లె యూనిట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ మునిగోపాలకృష్ణ,కోశాధికారి పిసి తిమ్మయ్య ఆహ్వానం మేరకు ఏలూరుకు దగ్గరలో గల ద్వారకా తిరుమలలో శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ఏడుగురి సభ్యుల బృందానికి ఆలయ గౌరవ మర్యాదలతో విఐపి దర్శనము ఏర్పాటు చేశారు.అదేవిధంగా కొద్ది దూరంలో ఉన్న కొండమీద ఉన్న శివాలయంలో స్వామివారిని దర్శనభాగ్యము కలిగించారు.రాష్ట్రస్థాయి ఎన్నికలలో ఏకగ్రీవంగా ముగియడం పట్ల రాష్ట్ర అధ్యక్షులు శాస్త్రికి,రాష్ట్ర సెక్రటేరియట్ జనరల్ రాజుకి,రాష్ట్ర కోశాధికారి నారాయణరావుకి,అన్నమయ్య జిల్లా,తిరుపతి జిల్లా తరపున శుభాకాంక్షలు తెలియ జేశారు.రాష్ట్ర అధ్యక్షులు శాస్త్రి నాయకత్వం వర్ధిల్లాలని కోరుకుంటున్నామని,విశ్రాంత ఉద్యోగుల సమస్యలు వీరి ద్వారా ప్రభుత్వంతో చర్చలు జరిపి బకాయిలు వెంటనే ప్రభుత్వం చెల్లించే విధంగా డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం: ఎమ్మెల్యే ఏలూరి

(ప్రజా సీమ) :

ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి సత్వర పరిష్కారం చూపడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.బుధవారం మార్టూరు క్యాంపు కార్యాలయంతో పాటు వలపర్ల, దర్శి, భీమవరం, దుద్దుకూరు గ్రామాల్లో ఆయన పర్యటించి ప్రజలతో మమేకమయ్యారు. రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వ్యక్తిగత సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి నిబంధనల మేరకు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని ఏలూరి తెలిపారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని వారికి భరోసా కల్పించడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు.

ప్రజాసీమ

# సామాన్యులకు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్న కూటమి సర్కార్

**- వైకాపా సమన్వయకర్త నిసార్ అహమద్ విమర్శలు**

మదనపల్లె (ప్రజా సీమ) :

రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు,పెట్రోల్–డీజిల్ ధరలు పెరగడంతో సామాన్య,మధ్యతరగతి కుటుంబాలపై జీవన వ్యయం గణనీయంగా పెరిగిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు.బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైకాపా సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్ మాట్లాడుతూ 2024 జూన్‌తో పోల్చితే 2026 ఆగస్టులో పలు నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా పెరిగిన విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ (డీఈఎస్) గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని,ఏపీ డీఈఎస్ గణాంకాల ఆధారంగా 2024 జూన్‌తో పోల్చితే 2026 ఆగష్టులో గణనీయంగా పెరిగాయన్నారు.పెట్రోల్–డీజిల్ ధరల విషయంలోనూ సామాన్యుడికి ఉపశమనం లేదని,పెట్రోల్,డీజిల్ ధరల పెరుగుదల రవాణా ఖర్చుల ద్వారా నిత్యావసర వస్తువుల ధరలపై కూడా ప్రభావం చూపుతుందన్నారు.మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి మాట్లాడుతూ దీపం–2.0పై ప్రభుత్వం పూర్తి లెక్కలు చెప్పాలని,దీపం–2.0 పేరుతో అర్హత కలిగిన కుటుంబాలకు సంవత్సరానికి మూడు ఉచిత ఎల్.పి.జి సిలిండర్లు అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతోందని,వారి లెక్కల ప్రకారమే ఇప్పటికి, సంవత్సరానికి 3 కోట్ల 24 లక్షల గ్యాస్ సిలిండర్లు ఇవ్వాల్సి ఉందని,ఇప్పటికి రెండు సంవత్సరాలకుగానూ 5676 కోట్ల రూపాయలు ప్రజలకు ఇవ్వాల్సి ఉంటుందని కానీ వాస్తవానిక అందులో 25 శాతం కూడా ఇవ్వలేదని,సూపర్ సిక్స్ అనేవి సూపర్ ఫ్లాప్ అయ్యాయన్నారు.పార్టీ పరిశీలకురాలు ఎన్.అనూషా రెడ్డి మాట్లాడుతూ ఒక చేత్తో మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని చెబుతూ మరోవైపు కుటుంబం ప్రతిరోజూ



కొనాల్సిన నూనె,పంచదార, ఉల్లి,చింతపండు వంటి వస్తువుల ధరలు పెరిగితే ప్రజలకు వాస్తవంగా ఎంత ఉపశమనం లభించిందని,ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.నిత్యావసర వస్తువుల ధరలపై ప్రత్యేక ధరల నియంత్రణ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,ఎన్.ఇర్ఫాన్ ఖాన్,శ్రీనివాసులు,ప్రసాద్ బాబు,కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి,ఎల్.రఘునాథ రెడ్డి,శీలం రమేశ్,బయ్యా రెడ్డి,కొత్తపల్లి నాగార్జున నాయుడు,ఎన్.నవాజ్ అలీ ఖాన్,తాజ్ బాషా,నూర్ మొహమ్మద్ ఖాన్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,జాఫర్,శారదా రెడ్డి,మంజుల, నాగమణి,వినుతా భాయి,ధనలక్ష్మి, అమ్మాజాన్ పూజారి చరణ్,సత్తార్,షేక్ జబి,ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప మానవతా మూర్తి మదర్ థెరిసా







**- చైతన్య జనరల్ సెక్రెటరీ ఎ.కవిత రాణి ప్రశంసలు**

మదనపల్లె (ప్రజా సీమ) :

ప్రపంచ మానవతా వాది,సేవామూర్తి,నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ థెరిసా 116వ జయంతి సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థలోని చిన్నారులు మదర్ థెరిసా జీవిత విశేషాలను తెలియజేస్తూ పాటలు,ఉపన్యాసాలు నిర్వహించి ఆమెకు ఘన నివాళులర్పించారు.ఇందులో భాగంగా మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రటరీ ఎ.కవితా రాణి మాట్లాడుతూ మదర్ తెరిసా తన జీవితమంతా నిరుపేదలు,అనాథలు,నిరాశ్రయులు,కుష్ఠురోగుల సేవకే అంకితం చేశారని తెలిపారు.మానవ సేవే మాధవ సేవ అనే భావనతో ఆమె ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.కుష్ఠ వ్యాధిగ్రస్తుల పట్ల సమాజంలో ఉన్న వివక్షను తొలగించేందుకు మదర్ తెరిసా చేసిన కృషిని ఆమె గుర్తుచేశారు.రోగులకు అవసరమైన వైద్య సేవలు,పరిశుభ్రత,ప్రేమ,ఆప్యాయత,మానసిక ధైర్యం అందించడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపారని వివరించారు.అలాగే నిర్మల్ హృదయ్ వంటి సేవా సంస్థల ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆశ్రయం కల్పించి,మానవతా విలువలను ప్రపంచానికి చాటి చెప్పారన్నారు.ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు మదర్ థెరిసా గొప్పతనం,ఆమె చేసిన సేవా కార్యక్రమాలను గుర్తుచేసుకుంటూ ఆమె ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు,సిబ్బంది,చిన్నా రులు వృద్ధులు పాల్గొన్నారు.

# ఇండ్లస్థలాలుత్వరలో ఇస్తాం అంటున్నమంత్రిగారూ...ఏ త్వరలోనో చెప్పాలి

**సార్వత్రిక ఎన్నికల సూపర్ సిక్స్ హామీలు అమలు కాలేదు... ఇప్పుడు స్థానిక ఎన్నికలకు మరోమోసమా...**

**మళ్ళీ స్థానిక ఎన్నికలకు భ్రమలు కల్పిస్తే సహించే దిలేదు.**

**సిపిఐ నాయకులు -సాకా రామకృష్ణ**

పిఠాపురం,(ప్రజా సీమ )

మంత్రి నిమ్మల రామానాయుడు గత సోమవారం త్వరలో కొత్త ఇళ్లు, కొత్త పెన్షన్స్ అని ప్రకటన చేయడంజరిగింది. స్థానిక అధికారులు మాత్రం మాకుసమాచారంలేదంటున్నారని ఈ ప్రకటపై సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ బుధవారం మీడియాలో స్పందిస్తు సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు ఇండ్లస్థలాలు, కొత్తరేషన్ కార్డు, కొత్త పెన్షన్స్ ఇస్తామని హామి ఇచ్చి రెండుసంవత్సరాల కాలంలో అమలుకాలేదు.మళ్ళీ ఇప్పుడు స్థానిక ఎన్నికలవేళ వచ్చింది. మళ్ళీత్వరలో ఇస్తామనడం విడ్డురంగా ఉందని,సార్వత్రిక ఎన్నికల లో పెద్ద పెద్ద మీటింగ్ ప్రచారాలు మధ్య ఆర్భాటంగా సూపర్ సిక్స్ హామీలుఇచ్చి అమలుచేయకపోగా మళ్ళీ స్థానిక ఎన్నికలో త్వరలో ఇస్తాం అనడానికి సిగ్గులేదని మండిపడ్డారు. కూటమీ ప్రభుత్వం లో ఆక్వారైతులు,వరి, చెరుకు, మొక్కజొన్న రైతుల వరకూ నష్టపోయి ఉన్నారు.భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేదు. అవుట్ సోర్సింగ్ కార్మికులు కనీసవేతనం లెగ్యులర్ లేదు.12వ పిఆర్సి లేదు. ఉన్న ఇండ్లస్థలాలు ఇవ్వడంలేదు, సొంత స్థలంలో ఇల్లునిర్మాణంచెబట్టిన బాదితులు ప్రభుత్వ రుణం బిల్లులుగురించి ఎదురుచూస్తున్నారు.నిరోద్యోగయువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు, మార్కెట్లో ధరలు సామాన్యుడు కొని



తినలేని విదంగా విపరీతంగా పెరిగిపోయాయి. ఇవన్ని సమస్యలు కూడా గాలికి వదిలేసి స్థానిక ఎన్నికల్లో ఓట్లు కోసం మరో మోసపూరిత హామీలకు సిద్ధమవుతున్నారని ఆయన ఎద్దేవావేశారు. సార్వత్రికి ఎన్నికల్లో హామీలు అమలు చేసి ప్రజల వద్దకు వెళ్లాలని ,లేనిపక్షంలో స్థానిక ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజవర్గ కార్యదర్శి గోపాల రెడ్డి, ఖండవల్లి మారేస్, మోర్త నాగేశ్వరరావు,బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# ట్రాన్స్‌జెండర్లకు సమాన గౌరవం కల్పించాలి

,(ప్రజా సీమ )

ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులు సమాజంలో కీలక భాగస్వాములని ప్రకాశం జిల్లా హెచ్ఐవీ–ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం దిశ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ ఎస్.కె. అమీన్ అన్నారు. ఒంగోలులోని సెయింట్ జేవియర్స్ జూనియర్ కళాశాలలో జేఎంజే సంస్థ, దిశా హెల్ప్, గ్రో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్లకు ఆరోగ్యం, హక్కులు, న్యాయ సహాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అమీన్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్ల పట్ల వివక్ష, అసమానత, చిన్నచూపు ఉండకూడదని, వారిని సమానత్వంతో గౌరవించాలని సూచించారు. ట్రాన్స్‌జెండర్ హక్కుల కార్యకర్త ముద్రబోయిన రచన మాట్లాడుతూ ఆధార్‌లో లింగ మార్పు, రేషన్ కార్డు, గృహ పథకాలు తదితర ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.




హెల్ప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి. సాగర్ ఆరోగ్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.అనంతరం ఆరోగ్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కళాశాల సిబ్బంది, ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయుని కుమార్తె వివాహ వేడుకల్లో భాగంగా బహుమతిని అందించిన పాత్రికేయులు

సిద్ధవటం( ప్రజా సీమ)

సిద్ధవటం మండలం సీనియర్ పాత్రికేయుడు ఎం,నగేష్ నాయుడు కుమార్తె వివాహ వేడుకల్లో భాగంగా బుధవారం సిద్ధవటం మండల పాత్రికేయులు శుభాకాంక్షలు తెలిపి బహుమతిని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో, పాత్రికేయులు సుబ్బరాయుడు, శ్రీనివాసులు, బీసీ వెంకటసుబ్బయ్య, రవికుమార్, శ్రీనివాసులు, విలేకరులు పాల్గొన్నారు



# తొగట వీరక్షత్రియలకు భాజపాలో రాష్ట్ర,జిల్లాస్థాయి పదవులు

**- ఘనంగా సన్మానించిన చేనేత నాయకులు పురం సహదేవ**

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె పట్టణంలోని గంగోత్రి ఫంక్షన్ హాల్ నందు తొగటవీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎపి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోడెం వీరాంజనేయ ప్రసాద్,అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి భువనేశ్వరి సత్యలను సంఘ నాయకులు,ప్రతి నిధులు గజమాల,శాలువాలు,పుష్ప గుచ్ఛం,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఇందులో భాగంగా స్థానిక నీరుగుట్టువారిపల్లికి చెందిన చేనేత నాయకులు పురం సహదేవ ప్రత్యేకంగా హాజరై బీజేపీలో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలలో కీలక పదవులు పొందిన మోడెం వీరాంజనేయ ప్రసాద్,భువనేశ్వరి సత్యలకు శాలువలు కప్పి,పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ తొగటవీర క్షత్రియులంతా ఏకతాటిపై నిలిచి తమ ఐక్యతను,బలాన్ని చాటుకున్నప్పుడే రాజకీయ భవిష్యత్తుకు బలమైన పునాదులు పడతాయని పేర్కొన్నారు.ఐక్యత ద్వారానే అధికార,ప్రతిపక్ష పార్టీల నుంచి రాజకీయంగా ఎదిగే అవకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు.అలాగే భవిష్యత్తులో కూడా తోగటవీర క్షత్రియ బాంధవుల ఆదరాభిమానాలను పొందుతూ మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షిస్తు శుభాకాంక్షలు తెలిపారు.



# మంత్రి నారా లోకేష్,బ్రహ్మణిలు ఆదర్శ దంపతులు

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ ప్రశంసలు**

**- తెలుగుదేశం శ్రేణులతో కలిసి సంబరాలు**

మదనపల్లె (ప్రజా సీమ) :

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు,ఐటీ మంత్రి నారా లోకేష్ బాబు,బ్రాహ్మణిలు ఆదర్శ దంపతులని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.బుధవారం తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ కార్యాలయంలో టిడిపి శ్రేణులతో కలిసి నారా లోకేష్ బాబు,నారా బ్రాహ్మణి వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,టిడిపి పార్టీ కార్యదర్శి పచ్చిపాల తులసి దంపతుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తండ్రి నారా చంద్రబాబు నాయుడు నుండి రాజకీయ వా రసత్వాన్ని పునికి పుచ్చుకొని,సద్గుణాలను నారా లోకేష్ బాబు నేర్చుకున్నారన్నారు.నారా,నందమూరి కుటుంబాలకు రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు.ప్రజా శ్రేయస్సు,రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పరితపిస్తున్న యువ దంపతులు ఇలాంటి వివాహ వార్షికోత్సవ వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు,పఠాన్ ఖాదర్ ఖాన్,పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు రాధా,టిడిపి శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు.






# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలి

## - పల్లెనిద్రలో వేంపల్లె సీఐ టి.నరసింహులు

**వేంపల్లె ప్రజాసీమ:**

ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవ్యతిరేక, నేరపూరిత, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ వద్దని, గ్రామాల్లో శాంతి బధ్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని వేంపల్లె సీఐ టి.నరసింహులు ప్రజలకు సూచించారు. మంగళవారం రాత్రి కత్తులూరు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ గ్రామాన్ని సందర్శించి ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి చట్టవ్యతిరేకతకు పాల్పడకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలిసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసర సమయంలో పోలీస్ రక్షణకు డయల్ 112, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, శక్తి యాప్ వినియోగంపై వివరించారు. అలాగే మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ సే నో టూ డ్రగ్స్ సందేశాన్ని ప్రజలకు అందించారు.



# నూతన దంపతులను ఆశీర్వదించిన రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి

**సిద్ధవటం (ప్రజా సీమ)**

బుధవారం రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలం భాకరాపేట గ్రామానికి చెందిన కాడే శ్రీనివాస నాయుడు కుమారుని వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయుడు మరియు రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారుఈ సందర్భంగా నూతన వధూవరులను శాలువాతో సత్కరించి ముత్యాల తలంబ్రాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కలిసిమెలిసి ఉండాలని ఆశీర్వదించారు.



# ప్రవక్త చూపిన శాంతి,సహనం స్ఫూర్తిదాయకం

## - మహమ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి ఆదర్శం

## - మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపిన ఎన్.ఎల్.వై.ఎఫ్ లతీఫ్

**మదనపల్లె (ప్రజా సీమ) :**



పవిత్ర మిలాద్-ఉన్-నబీ పర్వదినం సందర్భంగా పీలేరు నియోజకవర్గ ముస్లిం సోదర,సోదరీమణులకు బుధవారం నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు షేక్ లతీఫ్ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవప్రవక్త మహమ్మద్ జన్మదినమైన మిలాద్-ఉన్-నబీ ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన పండుగ అన్నారు.మహమ్మద్ ప్రవక్త వారు చూపిన శాంతి,సహనం,కరుణ, సోదరభావం, సమానత్వం మానవాళికి ఎల్లప్పుడూ ఆదర్శనీయమని కొనియాడారు.ప్రవక్త బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరిం ,సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాలను ఎంపొందించాల నిపిలుపునిచ్చారు. నియోజకవర్గంలో మతసామరస్యం ,ఐకృత ఇలాగే కొనసాగాలని,అందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అల్లాహ్ దయ,కరుణ ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# కోటిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన జగన్‌మోహన్‌రెడ్డి

**(ప్రజా సీమ) :**

చిలకలూరిపేటకు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు సింగారెడ్డి కోటిరెడ్డిపై నమోదైన కేసు, అరెస్టు, రిమాండ్ వ్యవహారాన్ని మాజీ మంత్రి విడదల రజిని పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో కోటిరెడ్డి సతీమణి లక్ష్మి, కుమారుడు శ్రీకాంత్, మేనల్లుడు మేకల శ్రీనివాసరెడ్డితో కలిసి రజిని జగన్‌ను కలిశారు. కోటిరెడ్డిపై కేసు నమోదు, అరెస్టు, రిమాండ్‌కు పంపిన పరిస్థితులను వివరించారు. కుటుంబ సభ్యుల పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగన్ వారికి ధైర్యం చెప్పారు.75 ఏళ్ల కోటిరెడ్డిని జైలుకు పంపడం, 70 ఏళ్ల ఆయన సతీమణి లక్ష్మిని సైతం కేసులో అరెస్టు చేయడం కూటమి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు నిదర్శనమని రజిని ఆరోపించారు. కోటిరెడ్డి కుటుంబానికి పార్టీ పూర్తి అండగా ఉంటుందని, న్యాయపరమైన పోరాటానికి సహకరిస్తామని జగన్ హామీ ఇచ్చారు.

# బేస్తవారిపేటలో భారీ ట్రాక్టర్ ర్యాలీవెలుగొండ నీటి విడుదల వేడుకలో రైతుల సందడి - 150 ట్రాక్టర్లతో హోరెత్తిన పట్టణం

**బేస్తవారిపేట. ఆగస్ట్ 26 ప్రజా సాక్షి**

బేస్తవారిపేటలోవెలుగొండ నీటి విడుదల నేపథ్యంలో సంబరాలు పశ్చిమ ప్రకాశం రైతుల చిరకాల కల అయిన వెలుగొండ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల సందర్భంగా బేస్తవారిపేటలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ వివరాలుబేస్తవారిపేట వై జంక్షన్ నుంచి కంభం, కందులాపురం సెంటర్, కాలేజ్ రోడ్డు మీదుగా గచ్చు కాలువ వరకుఈ ర్యాలీ సాగింది.దాదాపు 150 ట్రాక్టర్లతో ప్రారంభమైన ఈ ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిపాల్గొన్నారు.రైతుల్లో ఆనందంవెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదల నేపథ్యంలో ఈ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ట్రాక్టర్లకు పూలతో అలంకరించి, జై కొట్టుకుంటూ రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.దశాబ్దాల నిరీక్షణకు తెరపడి తమ పొలాలకు నీరు వస్తుందనే ఆనందంలో రైతులు ఉన్నారు.మన ప్రాంతం కోసంమన ప్రాంత భవిష్యత్తు కోసం సాగిన ఈ ట్రాక్టర్ ర్యాలీ పశ్చిమ ప్రకాశం రైతుల ఆత్మగౌరవానికి ప్రతీక.150 ట్రాక్టర్లతో బేస్తవారిపేట రోడ్లపై సాగిన ఈ ర్యాలీ వెలుగొండ పట్ల ప్రజలకు ఉన్న అభిమానాన్ని చాటి చెప్పింది. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నేతృత్వంలో సాగిన ఈ ర్యాలీ విజయవంతం కావడం విశేషం.









# ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

**మార్కాపురం ఆగస్టు 26 ప్రజాసాక్షి :**

ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ పరీక్ష నుంచి మినహాయించాలని డిమాండ్ చేస్తూ ఏపీటీఎఫ్-- 1938 ఆధ్వర్యంలో బుధవారం మార్కాపురం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు.ఏపీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 23(1)ను సవరించి ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ప్రత్యేక టెట్‌లో 40 శాతం ఉత్తీర్ణత మార్కులు నిర్ణయించాలని, ఉపాధ్యాయులు బోధించే సబ్జెక్టులకు అనుగుణంగా ప్రశ్నలు ఉండేలా సిలబస్ మార్చాలని డిమాండ్ చేశారు. టెట్‌ను ఆన్‌లైన్‌కు బదులుగా ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని, ఇన్‌సర్వీస్ టెట్‌ను డిసెంబర్‌లో నిర్వహించాలని కోరారు.కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జాతీయ కార్యదర్శి కేవీజీ కీర్తి, జిల్లా అధ్యక్షుడు రాచేటి సంజీవ్‌కుమార్, గౌరవాధ్యక్షుడు మంద బాలరాజు, తర్లుపాడు మండల నాయకులు ఎస్సీ కుమార్, యు.సుధాకర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా బూచేపల్లి వెంకాయమ్మ 70వ జన్మదిన వేడుకలు

## --- జూపూడి ప్రభాకరరావు ఆధ్వర్యంలో శుభాకాంక్షలు

## --- ప్రజాసేవా స్ఫూర్తి మరింత కాలం కొనసాగాలని ఆకాంక్ష

**ఒంగోలు ఆగస్టు 26 ప్రజాసాక్షి :**

ఒంగోలు పట్టణంలోని ఏ-1 కన్వెన్షన్ హాల్‌లో దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాతృమూర్తి, మాజీ ప్రకాశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ 70వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకరరావు వెంకాయమ్మను కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఆమె ప్రజాసేవా స్ఫూర్తి, సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజలతో ఉన్న అనుబంధం మరింత కాలం కొనసాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో చింతల వెంకటేశ్వర్లు, బాలకోటి రెడ్డి, దుంప చెంచురెడ్డి, కొండలు శ్రీరాములు, కిష్టయ్య, నారాయణ, వెంకన్న తదితరులు పాల్గొని వెంకాయమ్మకు శుభాకాంక్షలు తెలిపారు.





# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**(ప్రజా సీమ) :**

: ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టు నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీటిని విడుదల చేయనున్న నేపథ్యంలో దోర్నాల మండలం గంటవానిపల్లిలో పర్యటన, బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు.హెలిప్యాడ్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు, ఫీడర్ కాలువ, జలహారతి ప్రదేశాలను పరిశీలించి వాహనాల రూట్ మార్గాలపై సమీక్షించారు. ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఓఎస్డీ నవజ్యోతి మిశ్రా, డీఎస్పీ యు. నాగరాజు, టిడిపి ఇంచార్జ్ జి. ఎరిక్షన్ బాబు, పోలీసు, రెవెన్యూ, వెలిగొండ ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.



# వెలిగొండతో కరువు ప్రాంతాలకు కృష్ణమ్మ పరవళ్లు

## 40 రోజుల్లో నిర్వాసితులకు రూ.768 కోట్లు విడుదల

**(ప్రజా సీమ):**

ఈ నెల 31న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-1ను ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. బుధవారం గోగులదిన్నె పునరావాస కాలనీని ఆయన పరిశీలించారు.ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ కరువు, ఫ్లోరైడ్ ప్రాంతాల ప్రజల అవసరాల కోసం 11.70 టీఎంసీల నీటిని విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రాజెక్టుతో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందుతుందని తెలిపారు.కూటమి ప్రభుత్వం రెండేళ్లలో ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేసిందని, నిర్వాసితులకు 40 రోజుల్లో రూ.768 కోట్ల పరిహారం అందించినట్లు చెప్పారు. పునరావాస కాలనీల్లో మౌలిక వసతులు కల్పించామని, నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి వారికి అండగా ఉంటామని మంత్రి స్పష్టం చేశారు.కార్యక్రమంలో కలెక్టర్ ఎం. విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఎరిక్షన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# అరట్లకోటలో వైభవంగా అమ్మవారి కళశాల ఊరేగింపు

**(ప్రజా సీమ) :**

మండలంలోని అరట్లకోటలో శ్రీ ఓరుగుంటాలమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం అమ్మవారి కళశాల ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని రామాలయం వద్ద నుంచి శ్రీ ఓరుగుంటాలమ్మ తల్లి ఆలయం వరకు మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో కలశాలు ధరించి ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ ఓరుగుంటాలమ్మ తల్లి మాలధారణ ధరించిన భక్తులు ఆధ్వర్యంలో ఈ కలశాల ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలో తొలిసారిగా ఇంత భారీ స్థాయిలో కలశాల ఊరేగింపు నిర్వహించడంతో భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



ప్రజాసీమ

# శ్రీశైల మల్లన్న పాదాల నుంచి మార్కాపురం చెన్నకేశవుని చెంతకు వెలిగొండ జలాలు

**దశాబ్దాల కల... నెరవేరనున్న వేళ!**

**ఈ నెల 31న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా వెలిగొండ జలాల విడుదల**

(ప్రజా సీమ) :

మార్కాపురం ప్రాంత ప్రజల దశాబ్దాల నిరీక్షణకు తెరపడే చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కానుంది. ఎన్నో తరాల ఆశలకు, రైతన్నల కన్నీటికి సమాధానంగా నిలిచిన వెలిగొండ ప్రాజెక్టు నుంచి ఈ నెల 31వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నీటి విడుదల కార్యక్రమం జరగనుంది.వెలిగొండ జలాలు మార్కాపురం ప్రాంత గడప దాటే అపూర్వ క్షణం కోసం ప్రజలు, రైతులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.ఈ నీరు కేవలం నీరు కాదు.రైతన్నల కన్నీటికి సమాధానం.ఎండిన నేలలకు జీవధార.పంట పొలాలకు కొత్త ఆశ.భవిష్యత్ తరాలకు భరోసా.మార్కాపురం ప్రాంత ప్రజల దశాబ్దాల కలకు సాకారం.శ్రీశైల మల్లన్న పాదాల నుంచి ప్రవహించే కృష్ణమ్మ జలాలు మార్కాపురం చెన్నకేశవుని చెంతకు చేరనున్న ఈ చారిత్రాత్మక ఘట్టం కోసం పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, వై.పాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. వెలిగొండ జలాలు మార్కాపురం ప్రాంతాన్ని తడిపే ఆ మహత్తర క్షణం కోసం యావత్ ప్రాంత ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.జై మార్కాపురం! జై రైతన్న!వెలిగొండ జలాలు మన ప్రాంతానికి జీవధార!





# వెలిగొండ నీటి విడుదలకు కృతజ్ఞతగా 1000 బైకులతో భారీ ర్యాలీ

**ఈ నెల 31న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా నీటి విడుదల**

(ప్రజా సీమ) :

వెలిగొండ ప్రాజెక్టు నుంచి ఈ నెల 31న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీటిని విడుదల చేయనున్న నేపథ్యంలో కృతజ్ఞతగా మార్కాపురం పట్టణంలో 1000 బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కూటమి నేతల ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీకి నియోజకవర్గంలోని కూటమి శ్రేణులు, రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ముందుగా శ్రీ అల్లూరు పోలేరమ్మ ఆలయంలో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తర్లుపాడు రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్, కోర్టు సెంటర్, కంభం బస్టాండ్, దోర్నాల బస్టాండ్, సప్తగిరి సెంటర్, తూర్పు వీధి మీదుగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వరకు బైక్ ర్యాలీ కొనసాగింది.దశాబ్దాల కల సాకారంఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ, మార్కాపురం ప్రాంత ప్రజల దశాబ్దాల కలైన వెలిగొండ ప్రాజెక్టుకు 1996లో నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. అనేక అవాంతరాలను అధిగమించి ఈ నెల 31న ప్రాజెక్టు ప్రారంభోత్సవం జరగడం పట్ల ప్రజలు ఆనందంగా ఉన్నారని తెలిపారు.నిర్వాసితులకు న్యాయంవైసీపీ నాయకులు నిర్వాసితులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించిన ఆయన, ఇప్పటికే రూ.768 కోట్ల పరిహారం చెల్లించామని తెలిపారు. ప్రతి నిర్వాసిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ముంపు గ్రామాల ప్రజలు చేసిన త్యాగాల ఫలితంగా 4.60 లక్షల ఎకరాలకు సాగునీరు, 22 లక్షల మందికి తాగునీరు అందనున్నాయని పేర్కొన్నారు.ఈ నెల 31న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసి జలహారతి కార్యక్రమంలో పాల్గొంటారని, నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.కార్యక్రమంలో టీడీపీ పోల్ మేనేజ్‌మెంట్ క్లస్టర్ ఇన్‌చార్జి కందుల రామిరెడ్డి, యువ నాయకుడు కందుల విఘ్నేష్‌రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ కృష్ణారావుతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# గొట్టిపడియ, అక్కచెరువు తండా వాసులకు ఇళ్ల పట్టాల పంపిణీ

(ప్రజా సీమ) :

వెలిగొండ ప్రాజెక్టు పునరావాస గ్రామాలైన గొట్టిపడియ, అక్కచెరువు తండా గ్రామాల ప్రజలకు బుధవారం మార్కాపురం కలెక్టరేట్‌లో ఇళ్ల పట్టాలను జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పునరావాస గ్రామాల్లో మిగిలిన వారందరికీ ఇళ్ల పట్టాలు అందజేయడంలో భాగంగా రెండు గ్రామాల ప్రజలకు పట్టాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగిలిన వారికి కూడా త్వరలో పట్టాలు అందజేస్తామన్నారు. పట్టాలు పొందిన వారు పునరావాస కాలనీల్లో



త్వరగా ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని సూచించారు.వెలిగొండ ప్రాజెక్టు కోసం ఇళ్లు, పొలాలను త్యాగం చేసిన నిర్వాసితులకు నాలుగు జిల్లాల ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఇప్పటికే పునరావాస గ్రామాల ప్రజలకు ప్రభుత్వం రూ.768 కోట్లు అందజేసిందని, మిగిలిన వారికి కూడా త్వరలో




పరిహారం అందిస్తామని తెలిపారు.మూడు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు కల నెరవేరబోతున్న తరుణంలో ఇది ప్రజలందరికీ శుభపరిణామమని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వెలిగొండ ప్రాజెక్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ‘2 ఏళ్ల నమ్మకం’తో ప్రతి ఇంటికీ అభివృద్ధి ఫలాలు

**-- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

(ప్రజా సీమ) :

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ‘2 ఏళ్ల నమ్మకం’ కార్యక్రమాన్ని నిర్వహించారు.బుధవారం మార్టూరు, వలపర్లలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల ఆదరణ, విశ్వాసమే తనకు బలమని, పర్చూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# కౌశలం ప్లేస్‌మెంట్ డ్రైవ్‌కు భారీ స్పందన

**138 మంది ఉద్యోగాలకు ఎంపిక**

(ప్రజా సీమ) :

ప్రకాశం జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ‘కౌశలం’ ప్లేస్‌మెంట్ డ్రైవ్ బుధవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ఘనంగా ప్రారంభమైంది.రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ పి. రాజబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటు రంగం, వర్క్ ఫ్రమ్ హోమ్ వంటి అవకాశాల ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు కౌశలం ద్వారా 10 వేల మందికి పైగా ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు.కలెక్టర్ పి. రాజబాబు మాట్లాడుతూ యువత తమ విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఆధారితంగా ఎదగాలని సూచించారు. ప్రారంభంలోనే అధిక వేతనాల కోసం కాకుండా అనుభవం, నైపుణ్యం కోసం కష్టపడి పనిచేస్తే ఉన్నత స్థాయికి ఎదగవచ్చన్నారు.ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇచ్చి స్థానికంగానే కాకుండా పారిశ్రామిక ప్రాంతాల్లో ఉపాధి కల్పించడం అభినందనీయమన్నారు.గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్ ప్రతినిధి రాంబాబు మాట్లాడుతూ నాయుడుపేట సెజ్‌లోని సంస్థలో 750 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఎంపికైన వారికి రూ.15,500 నుంచి రూ.16,500 వరకు వేతనంతో పాటు భోజనం, వసతి, రవాణా, ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యాలు కల్పిస్తామన్నారు.



ఆరు నెలల సేవ అనంతరం యూరప్‌లోని ఎంటీఈ సెర్బియాలో ఏడాది పాటు ఉచిత శిక్షణ పొందే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒనుడా చైర్మన్ షేక్ రియాజ్, ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు, డీఆర్వో వెంకటరమణ, పరిశ్రమ ప్రతినిధులు, ఉద్యోగార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

(ప్రజా సీమ) :

పట్టణంలోని 12వ వార్డులో టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన “ఇంటింటికీ టీడీపీ” కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. “సూపర్ సిక్స్” పథకాలతో ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు.“ప్రజలే మన బలం.. ప్రజల సమస్యలే మన సమస్యలు. ప్రతి కుటుంబానికి అండగా నిలిచి నరసరావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యం” అని అరవింద బాబు అన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# కాసు శేషమ్మ చిత్రపటానికి నివాళు లర్పించిన డాక్టర్ గోపిరెడ్డి

(ప్రజా సీమ) :

మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి మాతృమూర్తి కాసు శేషమ్మ పెద్దకర్మ కార్యక్రమం బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొని కాసు శేషమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



# నూతన వధువును ఆశీర్వదించిన డాక్టర్ గోపిరెడ్డి

(ప్రజా సీమ) :

హైదరాబాద్‌లోని మియాపూర్‌లో నవులూరు రామకోటిరెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



# హెచ్ఐవీపై అవగాహనతోనే నిర్మూలన సాధ్యం

(ప్రజా సీమ) :

హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని దిశ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ ఎస్కే అమీన్ అన్నారు. బుధవారం ఒంగోలులోని సెయింట్ జేవియర్స్ బాలికల జూనియర్ కళాశాలలో హెచ్ఐవీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.హెచ్ఐవీ ఎలా సంక్రమిస్తుంది, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్ఐవీ బాధితుల పట్ల వివక్ష చూపకూడదని హెల్ప్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బీవీ సాగర్ సూచించారు. బాధితులకు ఏఆర్టీ వైద్యం, ప్రభుత్వ పథకాలు అందేలా సహకరించాలన్నారు.హెచ్ఐవీపై సందేహాలకు జాతీయ టోల్‌ఫ్రీ 1097ను సంప్రదించవచ్చని సీఎస్‌వో ఎస్.సాయి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రోజ్ మేరీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



# నేడు విడుదలవుతున్న టాక్సిక్



టిక్కెట్ రేట్ల పెంపునకు తెలంగాణలో అనుమతి

కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్' ఆగస్టు 26 ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న తరుణంలో, తెలంగాణ ప్రభుత్వం సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు హోమ్ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సింగిల్ స్క్రీన్ థియేటర్లలో జీఎస్టీతో కలుపుకుని రూ. 50, అలాగే మల్టీప్లెక్స్‌లు మరియు స్పెషల్ థియేటర్లలో రూ. 100 వరకు అదనంగా టికెట్ ధరలను పెంచుకోవడానికి అనుమతిని ఇచ్చారు. పెంచిన ధరలు సినిమా విడుదలైన రోజు నుంచి సెప్టెంబర్ 4 వరకు పది రోజుల పాటు అమలులో ఉంటాయి. అలాగే ఈ పది రోజుల పాటు రోజుకు అదనంగా ఒక షోతో కలుపుకుని మొత్తం 5 షోలు ప్రదర్శించుకోవడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ధరల పెంపుతో పాటు మరికొన్ని కీలక నిబంధనలను కూడా ఖరారు చేసింది. సినీ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అకౌంట్‌కు నిర్మాణ సంస్థ 'కేవీఎన్-మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పీ' తక్షణమే రూ. 1 కోటి విరాళంగా అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిధులను పూర్తిగా సినీ కార్మికుల సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు చేయనున్నారు. అలాగే, సినిమా ప్రదర్శన సమయంలో మాదకద్రవ్యాలు, నార్కోటిక్స్ మరియు సైబర్ క్రైమ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించే ప్రత్యేక ప్రకటనలను తప్పనిసరిగా ప్రదర్శించాలని థియేటర్ల యాజమాన్యాలను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిబంధనలన్నీ ఎలాంటి లోపాలు లేకుండా కచ్చితంగా అమలయ్యేలా పర్యవేక్షించే బాధ్యతను జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు మరియు సినిమా లైసెన్సింగ్ అధికారులకు అప్పగించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శిఖా గోయల్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులను జారీ చేశారు. టాక్సిక్' చిత్రాన్ని తెలంగాణలో ప్రముఖ నిర్మాత, పంపిణీ దారుడు, ఎఫ్.డి.సి. ఛైర్మన్ దిల్ రాజు విడుదల చేస్తున్నారు.


## దేశ విభజన నేపథ్యంలో బట్వారా 1947




పేలవ ప్రదర్శనతో ఆకట్టులోకపోయిన చిత్రం

సన్నీ డియోల్ హీరోగా దేశ విభజన గాథ నేపథ్యంలో ఆమిర్ ఖాన్ నిర్మించిన 'బట్వారా 1947' చిత్రం ఆగస్ట్ 14న విడుదలైంది. ఈ సినిమా బాక్సాఫీస్ బరిలో చాలా పేలవమైన ప్రభావాన్ని చూపించింది. దీనికి ముందు ఇదే తరహాలో వచ్చిన 'మై వాపస్ ఆవుంగా' దీనికంటే బెటర్ గా పెర్ఫార్మ్ చేసిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'బట్వారా' చిత్రంతో ఆమిర్ ఖాన్‌కు దాదాపు 90 కోట్ల నష్టం వచ్చిందని అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పుడీ సినిమా ఓటీటీ డీల్ సందిగ్ధంలో పడింది. నిజానికి సినిమా రిలీజ్ కు ముందు ఓ ప్రముఖ ఓటీటీ సంస్థ రూ. 125 కోట్లను ఆఫర్ చేసిందట. కానీ అప్పుడు అందుకు ఆమిర్ ఖాన్ అంగీకరించలేదని తెలిసింది. ఇప్పుడు సినిమా విడుదలై పరాజయం పాలు కావడంతో ఏ ఓటీటీ ప్లాట్ ఫామ్ కూడా దీని హక్కులపై ఆసక్తి చూపడం లేదట. 'బట్వారా' సినిమా విడుదలకు ముందే ఓటీటీ డీల్ కుదర్చుకోమని, ఆ కారణంగా ఆర్థికంగా ఉపయోగపడుతుందని ఆమిర్‌కు సన్నీడియోల్ చెప్పినట్టు వార్తలు వచ్చాయి. అయితే ఆయన దానిని ఖండించారు. తమ మధ్య ఓటీటీ డీల్‌కు సంబంధించి ఎలాంటి చర్చ జరగలేదని ఆయన అన్నారు.

## ఇరుముడికి ఫ్యామిలీ ఆడియెన్స్ బ్రహ్మరథం కలెక్షన్లలో వందకోట్ల క్లబ్బుకు చేరిన మూవీ





మాస్ మహారాజా రవితేజ హీరోగా, దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన తాజా చిత్రం 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ సినిమా కలెక్షన్ల పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందుకుంది. రవితేజ కెరీర్‌లో అత్యంత వేగంగా రూ.100 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరిన చిత్రంగా 'ఇరుముడి' నిలిచింది. చాలా కాలంగా ఒక భారీ కమర్షియల్ హిట్ కోసం ఎదురుచూస్తున్న రవితేజకు ఈ చిత్రం కెరీర్‌లోనే ప్రత్యేకమైన విజయాన్ని అందించిందని అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.సాధారణంగా వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చే మొదటి సోమవారం చాలా సినిమాల బుకింగ్స్, ఆక్యుపెన్సీలు తగ్గడం సహజం. కానీ 'ఇరుముడి' విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపించింది. విడుదలైన నాలుగో రోజు కూడా సినిమా బుకింగ్స్ బలంగా కొనసాగడంతో ట్రేడ్ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. మొదటి రోజు స్థాయికి దగ్గరగా బుకింగ్స్ నమోదవడం 'ఇరుముడి'పై ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్‌ను తెలియజేస్తోంది. రీజినల్ సినిమాల్లో ఫస్ట్ మండే బుకింగ్స్ పరంగా కూడా ఈ చిత్రం కొత్త రికార్డులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. 'ఇరుముడి' హవా టికెట్ సేల్స్‌లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో కేవలం నాలుగు రోజుల్లోనే 38 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. భారీ స్థాయిలో ప్రేక్షకులు థియేటర్లకు తరలిరావడంతో అనేక ప్రాంతాల్లో షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయి.

ఏపీ, తెలంగాణలోని పలు ప్రధాన కేంద్రాల్లో ఇప్పటికే హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి సినిమాకు మంచి స్పందన రావడం చిత్రానికి పెద్ద ప్లస్‌గా మారిందని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి నాలుగు రోజుల్లో రూ.100 కోట్ల గ్రాస్ మైలురాయిని చేరుకున్న 'ఇరుముడి' ఇప్పుడే తన రికార్డుల వేటను ప్రారంభించినట్లు కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ సినిమా ఇంకెన్ని అరుదైన రికార్డులు తన ఖాతాలో వేసుకుంటుందో చూడాలి.

# దృశ్యం-4 కూడా తెరకెక్కడం ఖాయం

స్పష్టత ఇచ్చిన నిర్మాత ఆంటోనీభారతీయ చలనచిత్ర పరిశ్రమలో సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌కు సరికొత్త నిర్వచనం ఇచ్చిన 'దృశ్యం' ఫ్రాంచైజీ నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు వచ్చిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించగా, తాజాగా ఈ ఫ్రాంచైజీలో నాలుగో భాగంగా 'దృశ్యం 4' తెరకెక్కనున్నట్లు చిత్ర ప్రముఖ నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ అధికారికంగా ప్రకటించారు. మలయాళ దిగ్గజ నటుడు మోహన్‌లాల్ మరోసారి తన అత్యంత శక్తివంతమైన, ప్రేక్షకులను ఎంతగానో కట్టిపడేసిన 'జార్జ్‌కుట్టి' పాత్రలో కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన 'దృశ్యం 3' బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించడంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను సరికొత్త ఉత్కంఠలోకి నెట్టింది. ఈ నేపథ్యంలో కేరళలో జరిగిన ఓ ప్రతిష్ఠాత్మక అవార్డు వేడుకలో పాల్గొన్న నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ మాట్లాడుతూ.. 'దృశ్యం 4' చిత్రాన్ని కచ్చితంగా నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సిరీస్‌ను అద్భుతమైన మలుపులతో నడిపించిన మాస్టర్ మైండ్ డైరెక్టర్ జీతూ జోసెఫ్ ఈ చిత్రానికి కూడా దర్శకత్వం వహించనుండటంతో అంచనాలు అంబరాన్ని అంటుతున్నాయి. మొదటి భాగం నుంచి ప్రతి సీక్వెల్‌లోనూ తన కుటుంబాన్ని కాపాడుకోవడం కోసం జార్జ్‌కుట్టి పోలీసులను, చట్టాన్ని ఏ విధంగా బురిడీ కొట్టించాడనే కథాంశాలు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచాయి. ఇప్పుడు నాలుగో భాగం ప్రకటన రావడంతో.. జార్జ్‌కుట్టి ఈసారి ఏ స్థాయి సవాళ్లను ఎదుర్కోబోతున్నాడు, ఎలాంటి మైండ్-బ్లోయింగ్ ట్విస్టులతో కథను నడిపించనున్నాడనే ఆసక్తి సర్వత్రా నెలకొంది. త్వరలోనే ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన పూర్తి వివరాలు, నటీనటులు మరియు షూటింగ్ షెడ్యూల్ అధికారికంగా వెల్లడి కానున్నాయి.



## తెలుగులో విడుదలవుతున్న 'బెత్లెహెమ్ కుటుంబ యూనిట్'

మలయాళ సినీ పరిశ్రమలో సంచలన విజయాలను నమోదు చేస్తూ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సరికొత్త ఫీల్-గుడ్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'బెత్లెహెమ్ కుడుంబ యూనిట్' ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. 'బెత్లెహెమ్ కుటుంబ యూనిట్' అనే పేరుతో రాబోతున్న ఈ సినిమాను టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఘనంగా విడుదల చేయబోతుంది.

యువ కథానాయకుడు నివిన్ పౌలి హీరోగా, సెన్సేషనల్ నటి మమితా బైజు నాయికగా నటించిన ఈ చిత్రానికి గిరీష్ ఎ.డి. దర్శకత్వం వహించారు. కేరళలో ఓణం కానుకగా విడుదలైన ఈ సినిమా అంచనాలకు మించి భారీ వసూళ్లను రాబట్టడమే కాకుండా, ప్రేక్షకుల నుంచి ప్రశంసల వర్షాన్ని అందుకుంది. ముఖ్యంగా నివిన్ పౌలి నటన మరియు మమితా బైజుతో ఆయన ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులను ఎంతగానో కట్టుపడేసింది. ఇక 'ప్రేమలు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు అత్యంత దగ్గరైన మమితా బైజు నటిస్తున్న మరో చిత్రం కావడంతో టాలీవుడ్‌లోనూ ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. భావనా స్టూడియోస్ నిర్మాణంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని ఫ్యూచర్ రన్-అప్ సహకారంతో మైత్రీ రిలీజ్ సంస్థ తెలుగు ప్రేక్షకులకు అందిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. మలయాళంలో తిరుగులేని విజయం సాధించిన ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులను కూడా కచ్చితంగా అలరిస్తుందని చిత్రయూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

# బికినీలో కృతిసనన్ రక్షాబంధన్ సెలబ్రేషన్స్





ఏకి పడేసిన నటి, ఎంపి కంగనా రనౌత్

కృతి సనన్ ఇటీవల నటించిన ఓ యాడ్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఇప్పటికే నెట్టింట విమర్శలు రాగా.. బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ తాజాగా మండిపడ్డారు. రక్షా బంధన్ అంటే ప్రతి సోదరికీ ఎంతో ప్రత్యేకమైన రోజు. అంత గొప్ప సమయంలో హుందాగా కనిపించాలి. ఈ సాంప్రదాయ పండగకు సంబంధించిన ప్రకటనలో ఇలాంటి దుస్తులా ధరించేది. ఈ రోజుల్లో మహిళలకు లెహంగాలు, జీన్స్, సల్వార్ కమీజ్, చీరలు, పంజాబీ డ్రెస్‌లు.. ఇన్ని రకాలు ఉన్నాయి. ఇన్ని ఉన్నా.. ఇలాంటి బికినీ ధరించి రాఖీ ఎందుకు కడతారు?. ఈ యాడ్ చేసిన స్టైలిష్ట్‌కు ఈ ఆప్షన్లు కనిపించలేదా? ఈ యాడ్ ఉద్దేశపూర్వకంగా చేసినట్లుంది. చాలా అసహ్యంగా కనిపిస్తోందని తన ఇన్‌స్టాలో రాసుకొచ్చారు. ఇటీవల విడుదలైన ఈ యాడ్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా కృతిని ట్రోల్

Cinema Madness




Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma